ఎన్‌డీఆర్‌ఎఫ్‌పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని లింగరాజుపల్లి గ్రామంలో జాతీయ విపత్తుపై ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును మంగళవారం నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాలు వరదలు, తుఫాన్ల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జాతీయ విపత్తు ప్రతిస్పందన దళ కమాండర్ ముఖేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ మద్దిలేటి వివరించారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి,ఎమ్మార్వో గణేష్ నాయక్, సర్పంచ్ బొడ్డుపల్లి ఉమ క్రిష్ణ, ఎంపీవో అంజిరెడ్డి,ఆర్ ఐ రాజేష్ కుమార్, ఉపసర్పంచ్ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రేణుక పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 12 జులై 2023

రూ.25వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ- అడ్డగుడూర్

మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తుక్కాని మధురెడ్డి మృతిచెందాడు. మృతుని పిల్లల చదువు ఫీజుల కోసం ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పంపిన రూ.25వేల ఆర్థిక సహాయాన్ని మృతుని తండ్రి తుక్కాని సోమ నర్సింహా రెడ్డికి మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మోత్కూరు ఏఎంసీ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ మాదాను అంతోని, మండల నాయకులు పాశం విష్ణు వర్ధన్ రావు, కోటమర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరి నరేష్ పాల్గొన్నారు.

విద్య సేవా..వ్యాపారమా..?

- విచ్చలవిడిగా ఫీజులు వసూలు
- నిద్రమత్తులో విద్యాశాఖాధికారులు
- ఫీజులు కట్టలేక తల్లిదండ్రుల అవస్థలు

ప్రయివేటు పాఠశాల యాజమాన్యాలు విద్యను సేవాదృకృథంతో కాకుండా లాభసాటి వ్యాపారంగా మలుచుకొని లక్షల రూపాయలు ఫీజులు వసూలుచేస్తున్నాయి. అడ్డూఅదుపూలేని ఫీజులు వసూళ్లతో విద్యార్థుల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు.

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో ప్రయివేట్ పాఠశాల యజమాన్యాలు అడ్డు అదుపు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం పెరుగుతున్న పాఠశాలలో ఫీజులతో విద్యార్థుల తండ్రి తండ్రులు భయపడుతున్నారు. ఉదాహరణకు ఈ సంవత్సరం రెండవ తరగతి విద్యార్థికి రూ.20వేల ఫీజు తీసుకుంటుండగా వచ్చే సంవత్సరం దాన్ని 30 వేలకు పెంచుతున్నారు. పాఠశాలలో తరగతుల పాఠశాలలో తరగతుల వారీగా వసూలు చేస్తున్న ఫీజులను నోటీసు బోర్డుపై డిస్‌ప్లేలో ఉంచాలి. ఆ విధంగా ఏ ఒక్క పాఠశాల కూడా ఈ నిబంధన పాటించడం లేదు. విద్యాహక్కు చట్టంలో ఉన్న నిబంధనలు ఏ ప్రయివేట్ పాఠశాల యజమాన్యం కూడా పాటించడం లేదు. పాఠశాలలో విద్యా కమిటీలను వేయడం లేదు. పాఠశాలలో నూతనంగా అడ్మిషన్ తీసుకోవాలంటే పాఠశాల ఫీజుతో పాటు అడ్మిషన్ ఫీజు మరో రూ.5వేలు వసూలు చేస్తున్నారు. ఒకటి, రెండు తరగతుల విద్యార్థుల నుండే 30 నుండి 40 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. మా పాఠశాలలో ఫీజులు పెంచుకునే హక్కు మాకుంది...మా పాఠశాలలో ఫీజులు నిర్ణయించే హక్కు ప్రభుత్వానికి లేదని చేబుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి ఏంటి పని మా పాఠశాల మా ఇష్టం అని ప్రయివేట్ పాఠశాల యజమాన్యాలు తల్లిదండ్రుల వద్ద ప్రస్తావన చేస్తున్నారు. మండల జిల్లా విద్యాశాఖ అధికారులకు మీ పాఠశాలలో అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజులపై ఫిర్యాదు చేస్తామని ఎవరన్నా ప్రశ్నించినట్లయితే మీ ఇష్టం వచ్చిన అధికారులకు ఫిర్యాదు చేసుకోవచ్చు నాకు ఏమీ అభ్యంతరం లేదని ధీమా వ్యక్తం చేస్తున్నారని భాదితులు మోరపెట్టుకుంటున్నారు. ఏదైనా పాఠశాల మీద ఫిర్యాదు చేసినట్లయితే ఫిర్యాదుదారుని సమక్షంలో విచారణ జరిపినట్లైతే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. ఆ విధంగా కాకుండా



ఫిర్యాదుదారునికి తెలియకుండా వచ్చి విచారణ జరిగినట్లయితే అక్కడ ఏ విధంగా న్యాయం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు డ్రెస్సులు రూపంలో వేలకు వేలు దోచుకుంటున్నారు. పాఠ్య పుస్తకాలపై ముద్రించి ఉన్న రేటుకు అదనంగా మరో రెండు రెట్లు అదనంగా కలిపి వసూలు చేస్తున్నారు. ఇదేంటి అని ప్రశ్నించినట్లయితే మీకు ఇష్టం లేకపోతే మీ పిల్లలను వేరే పాఠశాలలో చేర్పించుకోవచ్చు అంటున్నారు. ప్రయివేటు పాఠశాల లో క్షేత్రస్థాయిలో తరచుగా విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని విచారణ జరిపి పాటించని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
శ్రీనివాస్ (సుతారి హుజూర్‌నగర్)

విద్య హక్కు చట్టం కచ్చితంగా అమలు చేయాలి. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విద్య హక్కు చట్టం కచ్చితంగా అమలు చేయాలి. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను మాత్రమే వసూలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. లేనట్లయితే వివిధ ఆకర్షణీయమైన ప్రకటనలతో పాఠశాలలో ఫీజులు రెట్టింపు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారు. సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించే చర్యలు తీసుకోవాలి.

విద్య హక్కు చట్టం కచ్చితంగా అమలు చేయాలి
సారెడ్డి ప్రతాపరెడ్డి (హుజూర్ నగర్)



ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విద్య హక్కు చట్టం కచ్చితంగా అమలు చేయాలి. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను మాత్రమే వసూలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. లేనట్లయితే వివిధ ఆకర్షణీయమైన ప్రకటనలతో పాఠశాలలో ఫీజులు రెట్టింపు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారు. సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలి

నిబంధనలను పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
దాచేపల్లి అమరేందర్‌రెడ్డి (హుజూర్‌నగర్)



అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. విద్యను వ్యాపార పరంగా కాకుండా సేవా దృకృథంతో చూడాలి. విద్యా దానం అన్ని దానాల కంటే గొప్పది ప్రభుత్వం నిబంధనను పాటించని పాఠశాలలపై కార్పొరేట్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చట్టాన్ని రూపొందించి క్షేత్రస్థాయిలో అమలు చేసినప్పుడు ఈ ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాల ఫీజుల దోపిడి పోతుంది. ప్రయివేట్ పాఠశాలల్లో కూడా పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందుబాటులోకి వస్తుంది.

పట్టణాన్ని పచ్చని సుందనవనంలా తీర్చిదిద్దాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సూర్యాపేట పట్టణాన్ని పచ్చని సుందనవనంగా తీర్చిద్దేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా పచ్చదనం ఉట్టిపడేలా పెద్దఎత్తున మొక్కలు నాటాలన్నారు.ఈనెల 24న ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా మంగళవారం టేకుమట్ల నుండి దురాజ్‌పల్లి వరకు నేషనల్ హైవే 65 కు ఇరుపక్కల గల మొక్కలను డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీఎఫ్ఓ సతీష్‌కుమార్ తో కలిసి పరిశీలించారు.జాతీయ రహదారిపై పచ్చగా కనిపించేలా మొక్కలు నాటాలని, జాతీయ రహదారి పక్కన నాటిన మొక్కలు ఎదుగుదల లేనిచోట కొత్తమొక్కలు నాటాలని సూచించారు.జనగాం క్రాస్‌రోడ్డు జంక్షన్ వద్ద పూలమొక్కలను నాటి సుందరీకరణ చేపట్టాలని ఆదేశించారు.అనంతరం సూర్యాపేట పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పరిశీలించారు.మార్కెట్ పరిసరాలను శుభ్రపరచాలని, వారం రోజులలో మొక్కలు నాటి సమీకృతా మార్కెట్ సిద్ధంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డిని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, హార్టికల్చర్ అధికారి శ్రీధర్, డిప్యూటీ డీఆర్డీఓ పెంటయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

- కేంద్రం దొంగ చాటుగా చట్టాలను తెచ్చే ప్రయత్నం చేస్తుంది
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆ పార్టీ నల్గొండ నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పాలకులు మంచి రోజులు వస్తాయని ప్రజలను నమ్మించి ముంచే రోజులు తీసుకొచ్చారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారన్నారు. రైతు వ్యతిరేక విధానాలను తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వ పై రైతులు పోరాడి విజయం సాధించారని గుర్తు చేశారు. తిరిగి దొంగ చాటుగా రైతు వ్యతిరేక చట్టాలను తీసు కొచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీచట్టానికి బడ్జెట్లో కోత విధించి నిర్వీర్యం చేస్తున్న కుట్ర ను ప్రజలు గమనించి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్ పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రభుత్వ భూములు కార్పొరేట్లకు పంచి పెడుతూ పేదలకు 120 గజాల ఇంటి స్థలం ఇవ్వమంటే లాఠీచార్జీ, అరెస్టు చేస్తున్నారన్నారు. ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు సోమయ్య సీపీఐ(ఎం)నిర్మాణం- కర్తవ్యాలు అనే పాఠ్యాంశాన్ని బోధించగా , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీనియర్ నాయకులు మిరియం వెంకటేశ్వర్లు మోడీ జమానా- నూతన ఆర్థిక విధానాలు అనే అంశంపై బోధించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశమ్, పట్టణ కార్యదర్శి ఎండి. సలీం ,జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, నన్నూరి వెంకటరమణారెడ్డి, తుమ్మల పద్మ ,నలగొండ తిప్పర్తి కనగల్లు మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, కందుల సైదులు, మాడుగులపల్లి మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

- యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్

నవతెలంగాణ-నేరేడుచర్ల



ప్రభుత్వ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.టీఎస్‌యూటీఎఫ్ నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సభ్యత్వ నమోదు క్యాంపియన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు.8 నుండి ప్రమోషన్లు ఇవ్వకపోవడం వల్ల సీనియర్ ఉపాధ్యాయులు ప్రమోషన్ పొందకుండానే పదవి విరమణ చేయాల్సి వస్తుందన్నారు.బదిలీలు లేకపోవడం వల్ల అనేక సంవత్సరాల నుండి ఉపాధ్యాయులు ఒకే పాఠశాలలో పనిచేస్తున్నారని తెలిపారు.అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిటశాపంగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక జిల్లా కమిటీ సభ్యులు బి సైదులునాయక్, నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు వై.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి బి. అక్కయ్య, ఉపాధ్యక్షులు ఎ.వెంకటేశ్వర్లు, సీనియర్ ఉపాధ్యాయులు కె.వెంకటేశ్వరరావు, వి.రమేష్, కె.ఎల్లయ్య, టి.రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని 16వ వార్డులో నివాసం ఉంటున్న కొండా బాలకృష్ణ సుజాత దంపతుల కూతురు కొండా సంధ్య కోదాడ పట్టణంలోని అనురాగ్‌ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతోంది.వీటిలో ఫలితాల్లో గోల్డ్ మెడల్‌ను సాధించారు.పల్లా రాఘవరెడ్డి మెమోరియల్ వారు ఈ అవార్డును ప్రదానం చేశారు.మంగళవారం పట్టణంలోని రిటైర్ ఉద్యోగుల సంఘం భవనంలో రిటైర్ ఉద్యోగులు, అన్నమయ్య భజన మండలి సంఘం నాయకులు ఆధ్వర్యంలో సంధ్యను సన్మానించడంతో పాటు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య భజన మండలి సంఘం నాయకులు ఆకుల రాము,బాచిమంచి కొండయ్య, చప్పుడు భిక్షం, విశ్రాంతఉద్యోగుల సంఘం నాయకులు కొప్పుల వీరారెడ్డి,ఎంఎస్ఎన్.రాజు, మోయినుద్దీన్, పి.చంద్రశేఖర్, ధర్మోరి వెంకటేశ్వర్లు, వేముల వెంకన్న, కె.లక్ష్మయ్య, సత్యనారాయణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

కస్తాల గ్రామవాసునికి డాక్టర్ రేట్

నవతెలంగాణ -చండూర్



మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ మదర్ బి దంపతుల కుమారుడు షేక్ సయ్యద్ మియా ఉస్మానియా నుండి డాక్టరేట్ పొందారు. నిరుపేద కుటుంబానికి చెందిన సయ్యద్ ఒకవైపు చదువు కుంటూ మరో వైపు పంచాయతీరాజ్ శాఖలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఉస్మానియా నుండి డాక్టర్ పొందడంతో గ్రామస్తులు,మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి



నవతెలంగాణ -భువనగిరి

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని వివిధ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి రహదారి బంగ్లాలో కార్మిక సంఘాల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, హెచ్ఎంఎస్ జిల్లా నాయకులు తీగల మధుగౌడ్ మాట్లాడారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య గారు, ఏటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, ఐఎన్‌టీయూసీ డివిజన్ అధ్యక్షులు లగ్గోని వెంకటేశం, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజాడి కుమార్, ఐఎన్టీయూసీ బ్లాక్ అధ్యక్షులు కుక్క దానయ్య, ఐ ఎన్‌టీసీ నాయకులు కంద గట్ల చరణ్, చంద్రయ్య పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో హిజ్రాల వీరంగం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం హిజ్రాలు వీరంగం సృష్టించారు.యాచన ద్వారా వచ్చిన డబ్బు పంపిణీలో తేడాలు వస్తున్నాయని ఓ వర్గం హిజ్రాలు మరో వర్గం హిజ్రాలకు నడుమ కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి.ఒక వర్గంలో ఉన్న గంగాభవాని అనే హిజ్రా బాలమ్మ వర్గంలోకి వెళ్లడంతో వీరి మధ్య విభేదాలు మరింతగా పెరిగాయి. ఆ వర్గం లోకి ఎలా పోతావని సోమవారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగా ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. మంగళవారం ఫిర్యాదు చేసేందుకు పోలీసు స్టేషన్ పోలీస్‌స్టేషన్‌కు బాలమ్మ వర్గం రాగా విషయం తెలుసుకున్న మరో వర్గం సుమారు 60 మందికి పైగా హిజ్రాలు పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల ముందు ఘర్షణకు దిగారు. ఒకరికొకరు జుట్టు పట్టుకొని పట్టుకున్నారు.రాళ్లు, చెప్పులతో దాడులు చేసుకున్నారు.స్టేషన్ ఆవరణ కొంతసేపు రణరంగంగా మారింది.ఒక వర్గం వారిని బయటికి పంపించగా పోలీస్‌స్టేషన్ ఎదుట ఆ వర్గం నిరసన తెలిపారు.అంతేకాకుండా ఒకరిపై మరొకరు రాళ్లు విసురుకున్నారు.ఆ సమయంలో స్టేషన్లో విధుల్లో ఉన్న ఎస్సై శివతేజకు రాళ్ల దాడి తృటిలో తప్పింది. వీధిలో ఉన్న ఇద్దరు మహిళా కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలయ్యాయి.పోలీసులు ఓ వర్గం వారిని అక్కడి నుంచి పంపించడంతో ఘర్షణ సద్దుమణిగింది. ఈ మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



IN THE COURT OF THE III ADDL DISTRICT JUDGE CUM FAMILY COURT : AT NALGONDA
O.S.NO.209 OF 2018

Between:
Garlapati Kumar .... Plaintiff
And
Rudrangi Ramu and Others ...Defendants

To
1.D-3. Morisetti Lalitesh S/o Laxman Kumar, age 24 years, Occ: student, R/o H.No. 1-6-60, Chalma Bavi road, Edga road, Suryapet town and district.
2.D-4. Morisetti Niharika D/o Laxman Kumar, age 22 years, Occ: student, R/o H.No.1-6-60. Chalma Bavi road, Edga road, Suryapet town and district

Where as the above named plaintiff has instituted a suit against you and other seeking the relief of perpetual injunction, you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material question relating to the suit on 19th day of July 2023 at 10-00 O clock in the per-noon before above court to answer the claim and as the day fixed for your appearance is appointed for the final disposal of the suit. On your failure to appear the matter will hear and determined in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)

Votukuri Surender Reddy,
Advocate, Nalgonda.
Cell : 7396079549.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NALGONDA.
O.S. NO. 236 OF 2019

BETWEEN:
State Bank of India, Koppole Br, at Koppole Rep by its Br Manager .. ... Plaintiff
AND
Sri Sama Ram Reddy and 3 Others ...Defendants

Notice to Defendants 1 to 4

To
1.Sri Sama Ram Reddy S/o Kista Reddy, Aged about: 46 Years, Occ: Agriculture, R/o Polkampally H/o Bhemanapally Revenue Village, PA Pally Mandal, Nalgonda District- 598243-TS
2. Sri Kasireddy Srinivas Reddy S/o Pedda Venkat Reddy, Age: 45 Years, Occ: Agricultural, R/o Ghanapuram Revenue Village of P.A Pally Mandal of Nalgonda Districts-508243-TS
3. Smt Kamsani Laxmi w/o Laxma Reddy, Age: 44 Years, Occ: Agricultural, R/o Kothlapurum Revenue Village, Moshangi Post., Gurrampode Mandal of Nalgonda District-508256- TS
4. Sri Sama Kista Reddy S/o Idda Reddy, Age: 71 Years, Occ: Agricultural, R/o Polkampally H/o Bheemanapally Revenue Village of P A Pally Mandal of Nalgonda District-508243- TS

Take notice that the above named Plaintiff' has filed Original Suit against you/Defendants in the above said court for grant of Money Decree. The above said case is posted for your appearance on 31-07-2023 at 10-00 A.M. in the said court. You may appear through an Advocate or by directly on the said date in the said court. if you fail to appear, the matter will be decided in your absence and set exparte.

BY ORDERS OF THE HON'BLE COURT
Sd/-
GATTU KRISHNA REDDY
ADVOCATE - NALGONDA
Cell No: 9396610236

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one Sri Chamakuri Ramesh, S/o. Rajamallu, R/o. Suryapet is proposing to mortgage his / her owned schedule property in favour of Shriram Finance Ltd., Huzurnagar Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Vacant place to an extent of 200 Sq.Yards equivalent to 167.22 Sq.Meters in Sy.No. 378/Vuu of Kudakuda Revenue Village of Chivemla Mandal situated at Kudakuda Grampanchayat, Suryapet District and bounded by :-
North: Vacant place of Tutku Vasantha
South: Land of Madamshetty Satyanarayana
East: Land of Madamshetty China Stayanrayana
West: 30 Feet Road

M. ESHWAR KUMAR
B.Com., (Hon's.) LL.B.
Advocate,
H.No. 3-1-72, M.R.O. Office Road,
Suryapet, Dist. Cell : 9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one Smt. Kasthala Soujanya, W/o. Kanakalah, R/o. Lakkavam Village of Huzurnagar Mandal is proposing to mortgage his / her owned schedule property in favour of Shriram Finance Ltd., Huzurnagar Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Vacant place to an extent of 242 Sq.Yards equivalent to 203.28 Sq.Meters in Sy.No. 700/2/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1/1 of Huzurnagar Revenue Village situated at Block No.19, Huzurnagar Municipal Limits, Huzurnagar Mandal, Suryapet District and bounded by:-
North: Others Place
South: Others Place
East: 33 Feet Bazar
West: Others Land

M. ESHWAR KUMAR
B.Com., (Hon's.) LL.B.
Advocate,
H.No. 3-1-72, M.R.O. Office Road,
Suryapet, Dist. Cell : 9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one Sri Malothu Nageshwar Rao, S/o. Somla Nayak, R/o. Chennaipalem Village of Mattampally Mandal is proposing to mortgage his/her owned schedule property in favour of Shriram Finance Ltd., Huzurnagar Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Vacant place to an extent of 272.03 Sq. Yards equivalent to 228.73 Sq.Meters in Sy.No. 113/E6/1 of Chennaipalem Revenue Village situated at Block No.1, Chennaipalem Grampanchayat, Mattampally Mandal, Suryapet District and bounded by :-
North: Land of Bhukya Lokanadham
South: Alangapuram Road
East: Grampanchayat Bazar
West: House of Malothu Nageshwar Rao

M. ESHWAR KUMAR
B.Com., (Hon's.) LL.B.
Advocate,
H.No. 3-1-72, M.R.O. Office Road,
Suryapet, Dist. Cell : 9848198660.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S.NO.171 OF 2023

BETWEEN:
Kura Nagamani and others ...*Plaintiffs*
AND
The Tahsildar, Bhongir Mandal and others ... *Defendants*

NOTICE

To
3.To whomsoever it may concern.

That the above case is filed for Declaration to declare the Plaintiffs as the legal heirs of Late Kura Lakshmaiah, S/o. Late Yettaiah and said case is posted on 31-08- 2023 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case **on 31-08-2023 at 10.30A.M,** the matter will be decided exparte.

//BY THE ORDER OF THE HON'BLE COURT//

VALLAMDASU VENKATAIAH GOUD
ADVOCATE: BHONGIR

IN THE COURT OF HON'BLE PRL.SENIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.NO. 01 OF 2020
OF
O.S.No. 27 OF 2020

BETWEEN:
Sama Ram Reddy and others ....Petitioners/Plaintiffs
AND
Sama Ram Reddy and others ....Respondents/Defendants

To
R2. Smt Peesari Padma, W/o. Padma Reddy, D/o. Late Yadagiri Reddy, Age 60 years, Occ: House Hold, R/o. Sangem Village, Choutuppal Mandal, Yadadri-Bhongir District.
R3. Smt Yasa Buchamma, W/o. Pulla Reddy, D/o. Late Yadagiri Reddy, Age 57 years, Occ: Agriculture, R/o. Goparajupally Village, Valigonda Mandal, Yadadri-Bhongir District.
R4. Smt Baddam Pushpamma, W/o. Sathyanarayana Reddy, D/o. Late YadagiriReddy, Age 54 years, Occ: House Hold, R/o. Pahilwanpuram Village, Valigonda Mandal, Yadadri- Bhongir District.
R43. Boddukanti Bhagya, W/o. B. Mallesh, Age 38 years, Occ: Agriculture, R/o. Puligilla Village, Valigonda Mandal, Yadadri-Bhongir District.

NOTICE

That the above case is filed by the Petitioners/Plaintiffs against the Respondents/Defendants for Partition and separate Possession of their share out of the suit schedule property. The above said I.A is coming for your appearance and the matter is posted on 18-07-2023. If you fail to appear **on 18-07-2023 at 10.30AM** before the above said Hon'ble Court either in person or through your advocate, the-matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)

S.SREEKANTH
G HARI KRISHNA GOUD
ADVOCATE: BHONGIR
Cell: 9391099207
8499947666

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one Smt. Dharavath Jyothi, W/o. Shanker, R/o. Badava Thanda Village of Mattampally Mandal is proposing to mortgage his / her owned schedule property in favour of Shriram Finance Ltd., Huzurnagar Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 1-100 (Assessment No. 100) to an extent of 262 Sq. Yards equivalent to 220.08 Sq.Meters situated at Badava Thanda Grampanchayat, Mattampally Mandal, Suryapet District and bounded by :-
North: House of Bhukya Siddu
South: House of Bhukya Chikka
East: Grampanchayat Road
West: House of Bhukya Lacha

M. ESHWAR KUMAR
B.Com., (Hon's.) LL.B.
Advocate,
H.No. 3-1-72, M.R.O. Office Road,
Suryapet, Dist. Cell : 9848198660.

IN THE COURT OF HON'BLE PRL.SENIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S.No. 27 OF 2020

BETWEEN:
Sama Ram Reddy and others: ....*Plaintiffs*
AND
Sama Ram Reddy and others ...*Defendants*

To
D2. Smt Peesari Padma, W/o. Padma Reddy, D/o. Late Yadagiri Reddy, Age 60 years, Occ: House Hold, R/o. Sangem Village, Choutuppal Mandal, Yadadri-Bhongir District.
D3. Smt Yasa Buchamma, W/o. Pulla Reddy, D/o. Late Yadagiri Reddy, Age 57 years, Occ: Agriculture, R/o. Goparajupally Village, Valigonda Mandal, Yadadri- Bhongir District.
D4. Smt Baddam Pushpamma, W/o. Sathyanarayana Reddy, D/o. Late YadagiriReddy, Age 54 years, Occ: House Hold, R/o. Pahilwanpuram Village, ValigondaMandal, Yadadri- Bhongir District.
D43. Boddukanti Bhagya, W/o. B. Mallesh, Age 38 years, Occ: Agriculture, R/0.Puligilla Village, Valigonda Mandal, Yadadri-Bhongir District.

NOTICE

That the above case is filed by the plaintiffs against the defendants for Partition and separate Possession of their share out of the suit schedule property. The above said case is coming for your appearance and the matter is posted on 18-07-2023. If you fail to appear on 18-07-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, thematter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)

S.SREEKANTH
G HARI KRISHNA GOUD
ADVOCATE: BHONGIR
Cell: 9391099207
8499947666

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
బుధవారం 12 జులై 2023



పాఠశాలలను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి, బోయగుబ్బ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం రాష్ట్ర పరిశీలకులు మాదగాని శంకరయ్య సందర్శించారు.ఈసందర్భంగా ఆయన విద్యార్థుల వైయక్తిక స్థాయిలను పరిశీలించి కష్టంతో గాక ఇష్టంతో చదవాలని సూచించారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు తాను వ్యక్తిగతంగా పారితోషికం ఇస్తానని ప్రకటించి ప్రోత్సహించారు. విద్యార్థులు ధారాళంగా చదవడం అలవర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డోకూరు శ్రీనివాస్ రెడ్డి , ఎస్.యాదయ్య, పి. ఆనంద్, డి. సూర్య ప్రకాష్ , పి. రామకృష్ణ, ఎం. నీరజ, రాజు, ఎస్ మసూద్ సూదన్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం మండల అధ్యక్షునిగా అశోక్‌యాదవ్



నవతెలంగాణ-చండూర్

చండూరు మండల యాదవ సంఘం అధ్యక్షునిగా ఆవుల అశోక్ యాదవ్ ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ యాదవ సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికలకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరు

- జేఏసీ జిల్లా చైర్మెన్ చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఆలోపు పీఆర్సీ జీవో 60 ప్రకారం రూ.19 వేలు అమలు చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ సీహెచ్.లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి జరుగుతున్న నిరవధిక సమ్మె 6వ రోజుకు చేరుకున్న సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలోని సమ్మె శిబిరాన్ని సందర్శించి సమ్మెకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని కోరారు. ప్రమాదకరమైన మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కారోబార్, బిల్‌కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు.ఎన్నో ఏండ్లుగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పంచాయతీరాజ్ కమిషనర్, కలెక్టర్, డీపీఓ, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, సర్పంచులకు వినతిపత్రాలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదన్నారు.దీంతో ఈ నెల 6 నుండి సమ్మెలోకి వెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యంమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ రవి, శివ, యాదగిరి, వెంకటయ్య ఊషయ్య, గణేష్, ఎల్లయ్య, హరికృష్ణ, పార్వతమ్మ, యాదమ్మ, నిరంజన్, జైపాల్ రెడ్డి, సులోచన, నాగమణి, మంగ్లీ, బిక్కు, తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లిలో...

చండూరు : గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుకు జీవో 60 ప్రకారం రూ.19 వేల కనీస వేతనమివ్వాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ సి హెచ్.లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో జరుగుతున్న జీపీ కార్మికుల నిరవధిక సమ్మె 6వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికులకు వెంటనే కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హెూదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూమండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిజెర్రిపోతుల ధనంజయ గౌడ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శిఏర్పుల సైదులు, వచ్చినప్పుడు నాంపల్లి శంకర్, కృష్ణయ్యదాసు,నారపాక యాదయ్య,లక్ష్మయ్య,కే అంజమ్మ, టి. పార్వతమ్మ పుష్పలత,పి.యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు.కనీస వేతనమివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జీపీ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు,ఊరి పక్క లింగయ్య, పోలేపల్లి రాములు, నక్క నరసింహ, పెరుమాండ్ల మంజుల, అమ్రాబాద్ సునీత, ఐతపాక పద్మ, సిలువేరు రమేష్, బిడి లక్ష్మీకాంత్, గుండె పూరి నరసింహ, ఆవుల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో నిలిచిపోయిన ట్రాఫిక్

- ఇబ్బందులు పడ్డ వాహనదారులు, ప్రయాణికులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణంలో మంగళవారం ఉదయం 12 గంటల సమయంలో కాంగ్రెస్ యువ నాయకుడు ఇస్లావత్ అభిషేక్ పుట్టినరోజు సందర్భంగా యువ నాయకుడు అభిషేకం కార్ కాన్వాయ్ పై నిలబడి పెద్ద సంఖ్యలో స్నేహితులతో, అభిమానులతో కలిసి కొండమల్లేపల్లి స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద డీజే సౌండ్‌తో బాణాసంచా కాలుస్తూ రోడ్డుపైనే ఉన్నాడు. స్నేహితులకు, అభిమానులకు అభివాదం చేస్తూ రహదారి పైన ఉండిపోవడంతో రహదారిపై వచ్చి పోయే ఆర్టీసీ బస్సులు, లారీలు, కార్లు ,ఆటోలు, బైకులు,,పాదచారులు వాహనాలు మొత్తం రోడ్డుపై ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో అర్ధగంటకు పైగా ట్రాఫిక్ జామ్‌అయ్యింది. దీంతో అర కిలోమీటర్ మేర వాహనాలు రోడ్లపైనే నిలిచిపోయాయి. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.విషయం తెలుసుకున్న ఎస్సై వీరబాబు వెంటనే తమ పోలీస్ సిబ్బందిని పంపించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



దొంగల భీభత్సం

- మూడుసార్లు ఒకే ఇంట్లో చోరీ
- పోలీసులకు సవాల్‌గా మారిన దొంగలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇంట్లో దొంగలు పడి విలువైన సామాన్లు ఎత్తుకెళ్లిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.వివరాల్లోకెళ్తే మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో రంగారావు చిన్న కుమార్తె అయిన జ్యోతి, వెంకట్రావు దంపతుల కుమారుడు అమెరికాలో ఉంటున్నాడు.మూడు నెలల కింద అమెరికాలో ఉంటున్న తన కొడుకు వద్దకు వెళ్లారు.ఈ మూడు నెలలవ్యవధిలో సదరు ఇంట్లో మూడుసార్లు దొంగతనం జరిగింది.మొదటిసారి ఇంటి తాళాలు తీసి ఏమి ఎత్తుకెళ్లలేదు. రెండవసారి ల్యాప్టాప్, కలర్ టీవీ ఎత్తుకెళ్లారు.మూడవసారి సోమవారం అర్ధరాత్రి ఏకంగా అశోక్ లేలాండ్ టాటా ఏసీ పెట్టి కొందరు వ్యక్తులు కలిసి ఇంట్లో ఉన్న విలువైన సామన్లు రెండు ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్, గ్రీజర్ ఇలా విలువైన సామలతో పాటు విలువైన పట్టు చీరలు ఎత్తుకెళ్లారు.పరుపు మిగతా కొన్ని సామాన్లు అశోక లేలాండ్‌లో పట్టకపోవడంతో ఇంట్లో వదిలి వెళ్ళినట్టు ఆనవాళ్లు ఉన్నాయి.ఈ దొంగతనం సుమారు రెండు గంటల పాటు జరిగినట్టు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న స్థానికులు ఉదయాన్నే స్థానిక ఎమ్మెల్యేకు ఫోన్‌లో సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే డీఎస్పీకి చెప్పడంతో ఆయన సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే రూరల్ ఎస్ఐ రామ్మూర్తి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, చుట్టుపక్కల సీసీ కెమెరాలు పరిశీలించడంతో పాటు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం తన అన్న రమాకాంతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆడపిల్లలకు చదువు చాలా ముఖ్యం

నవతెలంగాణ-పెద్దవూర

ఆడపిల్లలకు చదువు చాలా ముఖ్యమని, దేశ ప్రగతి లో సమానఅవకాశాలు కలిగి వుండాలని కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సినీ హీరో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని పులిచర్ల జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 9,10 వతరగతి విద్యార్థినులకు స్కూల్ బాగ్స్ పంపిణీ చేసి మాటా్ల్డారు. ఆత్మవిశ్వాసం కూడ కట్టు కోవడానికి చదువు ఎంతో ఉపకరి స్తుందన్నారు.జ్ఞానార్జనతోనే పోటీ ప్రపంచంలో గెలవగలమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, ఉపాధ్యాయులు లచ్చయ్య, అరవింద్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి,సీనయ్య, సర్పంచ్ దాసరి సైదమ్మ నాగయ్య,ఎంపీటీసీ దేవసేన, లక్ష్మమ్మ, పుల్లారెడ్డి, ఉపసర్పంచ్ చిరంజీవి, లక్ష్మయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

తిరుమలగిరిసాగర్ :పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.మంగళవారం మండల కేంద్రానికి చెందిన నలుగురి పేరు మీద ఉన్న దళిత ఇనాం భూములు 43ఎకరాల 30 గుంటలను హాలియా లక్ష్మీ నర్సింహాగార్డెన్‌లో 72 మంది పేద దళిత కుటుంబాలకు ఓఆర్సీ పట్టాలను ఎమ్మెల్యే, రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, ఆరిఓ చెన్నయ్య పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ ఇరిగి పెద్దులు,డీసీసీబీ జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య,మార్కెట్ చైర్మెన్ జవాజీ వెంకటేశ్వర్లు, మండలఅధ్యక్షుడు పిడిగం నాగయ్య,తహసీల్దార్ పాండునాయక్ ,బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి
- రెండో రోజుకు చేరిన కార్మికుల ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన ధర్నా మంగళవారం రెండో రోజు చేరుకుంది.ఆర్డీఓ కార్యాలయం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్న మధ్యాహ్నభోజన కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు.ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.నిత్యావసర వస్తువులు, కూరగాయలు అందించకపోవడంతో కార్మికులే కొనుగోలు చేసి వండి పెడుతున్నారని తెలిపారు.నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారన్నారు.పెరిగిన ధరల కారణంగా భోజనం వండి పెట్టడం కష్టంగా మారిందని పేర్కొన్నారు.కోడిగుడ్డు ధర ఆరు రూపాయలకు చేరిందని, కానీ ప్రభుత్వం నాలుగు రూపాయలు మాత్రమే ఇస్తుందని, ఆ భారం ఎలా భరించాలని పేర్కొన్నారు. కేరళ రాష్ట్రంలో కార్మికులకు రోజుకు వారందరు రూపాయలు వేతనం ఇస్తున్నారని కానీ తెలంగాణలో మాత్రం 33 రూపాయల మాత్రమే ఇస్తున్నారని దానివల్ల ఎలా బతకాలని చెప్పారు. ఫిబ్రవరి నుంచి నెలకు 3000 రూపాయలు వేతనం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారని కానీ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు.మధ్యాహ్నం భోధన కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రికి లేఖ రాసి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.మద్దతు తెలిపిన వారిలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్‌చంద్ర, మండల కార్యదర్శి రవినాయక్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకులు వి.మట్టయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్, మధ్యాహ్న భోజన జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి, దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ లింగానాయక్, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వి సైదమ్మ, పోతుగంటి కాశీరాం, సరళ,విజయలక్ష్మి, వెంకాయమ్మ, సత్యవతి, మల్లేశ్వరి, మట్టమ్మ,అంజమ్మ నిర్మల, పద్మ తదితరులు పాల్గొన్నారు.



పోరాటాల ఫలితమే పోడు భూములకు హక్కు పత్రాలు

- తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి

నవతెలంగాణ-హాలియా

పోరాటాల ఫలితమే పోడు భూములకు హక్కు పత్రాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి,తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్రా శంకర్‌నాయక్ అన్నారు.మంగళవారం పట్టణంలో ప్రభుత్వం ఈరోజు పంపిణీ చేస్తున్న పోడు పట్టాలు తెలంగాణ రైతు సంఘం తెలంగాణ గిరిజన సంఘం,వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల పోరాట ఫలితమేనన్నారు.గత దశాబ్దకాలంగా అనేక పోడు ప్రాంతాలలో తెలంగాణ రైతుసంఘం, తెలంగాణ గిరిజన సంఘం నాయకులు వారి సమస్యలు తెలుసుకొని ఫారెస్ట్ అధికారులు,ప్రభుత్వంపై పోరాటం నిర్వహించారన్నారు.గిరిజన రైతులు సంఘం నాయకులు చేసిన పోరాట ఫలితం ఫలించిందన్నారు.ఈ పోరాట ఫలితంలో అనేకమంది గిరిజన రైతులపై రైతు, గిరిజనసంఘాల నాయకులపై అక్రమంగా కేసులు ఫారెస్ట్ అధికారులు బనాయించారన్నారు.వాటిని ప్రభుత్వం వెంటనే తీసివేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో ఎక్కువశాతం గ్రామ ఎఫ్ఆర్సీ కమిటీ స్థాయిలోనే అధికారులకు అవగాహన లేకపోవడంతో దరఖాస్తులను తిరస్కరించారన్నారు. తద్వారా అర్హులైన పోడు రైతులకు రైతు పట్టాలు రాలేదని తెలిపారు.భూమి ఉండి అర్హత కలిగిన పోడు రైతులందరికీ సర్వే చేసి హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సాగు చేసుకుంటున్న ఏ ఒక్క పేద గిరిజన రైతులకు హక్కుపత్రాలు రాలేదని ఆవేదన చెందకూడదని, అందరికీ హక్కు పత్రాలు ఇచ్చేంతవరకు తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ గిరిజన సంఘం పోరాటం నిర్వహిస్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజనసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొర్రా రాజునాయక్, వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జటావత్ రవినాయక్, సముద్రాల కృష్ణయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.





విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ- నకిరేకల్

రాష్ట్రంలో విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, డీఈఓ, డిప్యూటీ ఇఓ, ఎంఈఓ తదితర పర్యవేక్షణాధికారుల పోస్టులను మంజూరు చేసి రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.నర్సింహమూర్తి, కె.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చింతమళ్ళ వరలక్ష్మీ, పూర్వ జిల్లా కార్యదర్శి పి.తిరుమలయ్య, నాయకులు సైదమ్మ పద్మలత, జయమ్మ, సౌజాత, సరిత, సిహెచ్.రవీందర్, బి.వేణుగోపాల్, ఎన్.సత్యనారాయణ, జి.భద్రయ్య, ఎల్.నగేష్, శంకరయ్య, రమేష్, బాలాజీ, ఉపేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

18న నాగార్జునసాగర్‌లో జాతీయ సదస్సు

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 18న నాగార్జునసాగర్ లో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సమావేశాల సందర్భంగా ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కార్మికుల స్థితిగతులు అంశంపై జాతీయ సదస్సును నిర్వహించనున్నట్టు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కోరారు. మంగళవారం శాలిగౌరారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోడీ అనుసరిస్తున్న దివాలా కోరు ఆర్థిక విధానాల ఫలితంగా నిత్యావసర ,పెట్రోల్ ,డీజిల్ ,వంటగ్యాసు ధరలు పెరిగాయన్నారు. దీంతో వ్యవసాయ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ చట్టం రద్దుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు.ప్రతి ఏటా బడ్జెట్ తగ్గిస్తూ కూలీల నోట్లో మట్టి కొడుతున్నారని పేర్కొన్నారు.వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమగ్ర కేంద్ర శాసన చట్టం తీసుకొచ్చి అమలయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈనెల 18న జరిగే ఉపాధి హామీ చట్ట రక్షణ- ఉపాధి కూలీల పాత్ర అంశంపై జాతీయ సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత అధ్యక్షులు ఏ. విజయ రాఘవన్, రాజ్యసభ సభ్యులు శివదాస్, సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, వివిధ రాష్ట్రాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఆసంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, రైతు సంఘం జిల్లా నాయకులు చలకాని మల్లయ్య, ఆ సంఘం మండల కార్యదర్శి మక్కా బుచ్చి రాములు, నాయకులు అంజనేయులు, డెంకెల లింగయ్య, గుండ్లపల్లి వెంకన్న, రాములు, శ్రీను పాల్గొన్నారు



జీపీ కార్మికుల సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ- చిట్యాలటౌన్

మండలకేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మండల కార్యదర్శి ఆరూరి శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిష్కారమయ్యేంతవరకు కార్మికులకు సీపీఐ(ఎం) ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ, మండల నాయకులు లడే రాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూని యన్ నాయకులు వలిగొండ లింగయ్య మహంకాళి బాలమ్మ, మల్లమ్మ,సత్తమ్మ. సువర్ణ, నరసింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



వనంతోనే జీవనం

- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మానవ మనుగడకు చెట్లే జీవనధారమని వనంతోనే జీవనం సాఫీగా సాగుతుందని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా హరితహారం కార్యక్రమం మండలంలో జరుగుచున్న పనితీరును , కమ్యూనిటీ సోక్ ఫిట్స్ నిర్మాణం , గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె గురించి, నర్సరీల లో మొక్కల వివరాలు మొదలగు అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోనూ హరితహారం టార్గెట్ ను పూర్తిచేసి పచ్చదనాన్ని పెంచాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక సిబ్బందితోటి చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటికి ఆరు మొక్కలు చొప్పున హెూం స్టేట్ ప్లాంట్స్ డిస్ట్రిబ్యూషన్ పూర్తి చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ నల్గొండ క్లస్టర్ ఏపీడి ఉపేందర్ రెడ్డి , ఎంపీడీవో యాదగిరి గౌడ్ , ఎంపీఓ సత్యనారాయణ , ఏ పీ ఓ ఇంచార్జ్ శ్రీరాం బాబు , పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేడు ఐపీసీ, ఐఎంబీఏ, బీటెక్, లా పరీక్షలు వాయిదా

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

ఈ నెల 12వ విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చిన కారణంగా నేడు జరగాల్సిన ఐపీసీ, ఐఎంబీఏ, బీటెక్, లా పరీక్షలను, డిగ్రీ ప్రాక్టికల్స్ సైతం వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిరియాల రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13న పరీక్షలు యధాతథంగా జరగనున్నట్లు తెలిపారు.

పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని 11వ వార్డు నందిపహాడ్‌కు చెందిన కప్పల మల్లయ్య మంగళవారం మృతి చెందారు.మృతదేహానికి ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం నందిపహాడ్‌లో నూతనంగా నిర్మించిన సీసీరోడ్డును కౌన్సిలర్ కర్నేఇందిరా గోవింద్ రెడ్డి కలిసి పరిశీలించారు.అదేవిధంగా కాలు విరిగిన మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ మగ్గం పాషాను పరామర్శించారు.





సీఎంఆర్ వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కష్టం మిల్లింగ్ రైస్ ప్రారంభించన మిల్లలు వెంటనే ప్రారంభించాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డీఎం నాగేశ్వరరావులు ఆదేశించారు.మంగళవారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వానకాలం సీజన్లో 66,812 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు ఇచ్చామని దీనికిగాను ఇప్పటివరకు 48,750 మెట్రిక్ టన్నుల బియ్యంను మిల్లర్లు అందజేశారన్నారు. 95 శాతం బియ్యం సేకరించమని మిగిలిన బియ్యం త్వరలో అందజేయలన్నారు.యాసంగి సీజన్‌లో 1,61,150 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని 75 మిల్లులకు ధాన్యం కేటాయించామని తెలిపారు.ఇందులో 48 మిల్లులు సిఎంఆర్ ప్రారంభించారని మిగిలిన 27 మిల్లులు వెంటనే సీఎంఆర్ ప్రారంభించాలని ఆదేశించారు. సీఎంఆర్ చేయటంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.గడువులోగా బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాలని కోరారు.

రేషన్ దుకాణాల తనిఖీ

పట్టణంలోని 20, 27 రేషన్ దుకాణాలను డీఎస్ఓ వెంకటేశ్వర్లు సివిల్ సప్లై డీఎం నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీలు చేశారు.దుకాణాలలో బియ్యం నిల్వలను పరిశీలించారు.రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ దుకాణాల నిర్వాహకులు కచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు. కార్డుదారులకు ఇబ్బంది కలగకుండా బియ్యం అందించాలన్నారు.బియ్యం పంపిణీలో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు .ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ జావేద్, ఆర్ఐ సురేందర్‌సింగ్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరుశ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆహార పదార్థాలలో కల్తీ జరుగుతుందన్న ఫిర్యాదు మేరకు మంగళవారం జిల్లా ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ స్వాతి మిర్యాలగూడలో ముమ్మర తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారులు ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని హోటళ్లు నిర్వహించాలని ఆదేశించారు.హాని కలిగించే రసాయనాలు పదార్థాలు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వస్తువులు కల్తీ జరగకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ ఎవరైనా కల్తీకి పాల్పడ్డ విషయం తమ దృష్టికొస్తే ఎంతటి వారైనా సరే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు.2022-2023 సంవత్సరంలో నల్ల మిరియాలు, రెడ్డి హోటల్, సంతిశ్వర ఆయిల్ ట్రేడింగ్ కంపెనీపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన విషయం విధితమేనన్నారు.అందులో భాగంగా సోమవారం మిర్యాలగూడ కోర్టులో గతంలో నమోదు చేసిన మూడు క్రిమినల్ కేసులకు సంబంధించిన ఫైల్స్ కోర్టులో ప్రొడ్యూస్ చేశామన్నారు.



ప్రభుత్వ భూమిని ఆక్రమించొద్దు: ఏజేసీ

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రభుత్వ భూములను ఆక్రమించరాదని ఆడిషినల్ కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. మంగళవారం పెదవీడు రెవిన్యూ పరిధిలో ఉన్న 45 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆడిషినల్ కలెక్టర్ పరిశీలించారు.గతంలో కామాక్షి సిమెంట్ పరిశ్రమకు లీజుకు ఇవ్వడంజరిగిందని,పరిశ్రమ మూత పడంతో లీజును రద్దు చేశామన్నారు.ఇది ప్రభుత్వ భూమి అన్నారు.వీరివెంట తహసీల్దార్ సాయిగౌడ్ ఉన్నారు.



40 మంది మహిళలకు రక్త పరీక్షలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో 40 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించారు.మహిళల నుండి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేయగా అవసరమైన 26 మందికి చెందిన రక్త నమూనాలను సూర్యాపేట టీహబ్‌కు పంపించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వున్న నాగిని,డి.సౌమ్య, సూపర్వైజర్ జయమ్మ స్వాతి, సునీత, ఏఎన్ఎం పుష్పావతి, పాల్గొన్నారు.



సీఐకి సన్మానం

నవతెలంగాణ-అర్వపల్లి

నాగారం నూతన సీఐగా బాధ్యతలను స్వీక రించిన శివశంకర్‌ను జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్‌యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సీఐని ఆయన సన్మానించారు.





రైతులకు అందుబాటులో ఎరువులు

• కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ఎస్.వెంకట్రావు అన్నారు. సూర్యాపేట మండలంలోని పాత మార్కెట్‌యార్డ్‌లో ఉన్న ఉప్పల రామ్మూర్తి ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ జనరల్ మర్చంట్ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వానాకాలం 2023 సీజన్ గాను సూర్యాపేట జిల్లాలోని రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయుట కోసం దుకాణదారుల వద్ద గల యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ చెరువుల లభ్యత, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఈపాస్ మిషన్‌లో గల స్టాక్‌ను పరిశీలించారు.జిల్లాలో వానాకాలం 20 23 పంటలకు సరిపడా ఎరువుల అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖఅధికారి రామారావును ఆదేశించారు.ఎరువుల దుకాణాలలో, పీఏసీఎస్‌లలో ఎరువుల లభ్యత,మార్క్‌ఫెడ్ గోడౌన్లలో ఎరువుల



నిల్వలు,జిల్లాకు కేటాయించిన ఎరువుల గురించి వ్యవసాయ శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తమ ఆధార్ కార్డును పీఓఎస్ మిషన్‌లో నమోదు చేసుకుని ఎరువులు కొనుగోలు చేయాల్సిందిగా సూచించారు.డీలర్లు అందరూ పీఓఎస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలని సూచించారు.ఎరువుల షాపులో ఉన్న భౌతిక నిలువలను పీఓఎస్ మిషన్ నందు నిలువలకు వ్యత్యాసం లేకుండా చూడాల్సిందిగా డీలర్లను ఆదేశించారు.ఏ షాపులోలైనా తేడా ఉన్న యెడల చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామన్నారు.వానాకాలం 20- 23 సీజన్ గాను జూలై మాసం వరకు 26,922 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటివరకు 31,323 సరఫరా అయ్యిందన్నారు.2,796 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేయగా ప్రస్తుతం 28,527 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు.అలాగే ఇతర ఎరువులు డీఏపీ కాంప్లెక్స్ ఎంఓపీ.ఎస్ఎస్పీలు జిల్లాలో అందులో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సరిపడా ఎరువులను విడతల వారీగా సీఅండ్‌డీఏ ప్లాన్ ద్వారా జిల్లాకు సరఫరా చేస్తామన్నారు.

ప్రకృతిని పూజించే పండుగ సీత్లా పండుగ

• మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రకృతిని పూజించే పండుగ శీత్లా పండుగ అని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు.మంగళవారం పట్టణపరిధిలోని బాలాజీనగర్‌లో జరిగిన గిరిజన లంబాడీల ఆరాధ్య దైవం శీతల భవాని అమ్మవార్ల సీత్లాపండుగకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రాముఖ్యత ఇచ్చిన పండుగ సీత్లా భవాని పండుగ అన్నారు.ఈ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని తెలిపారు.అనంతరంగ్రామ ప్రజలతో కలిసి భక్తిశ్రద్ధలతో సీత్లా భవాని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కైలా స్వామినాయక్, దుర్గా, భూక్యాకోట్యానాయక్, భూక్యా బాబురావు, భూక్యా చంద్రశేఖర్, బర్మావత్ రాజునాయక్, మాలోతు కవిత, బర్మావత్ సోనియా, గుగులోతు హతీరామ్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగకృష్ణ విజ్ఞప్తి చేశారు. మండలకేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి మంగళవారం ఎంఈఓ కార్యా లయం ఎదుట ధర్నా నిర్వహి ంచారు.అటెండర్ ఉప్పలయ్యకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్మికురాలు అమని, సాయమ్మ, గోవిందమ్మ, ధనమ్మ, మల్లమ్మ, మహబూబా, సరిత, మానస, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో..

కోదాడరూరల్ : మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.25 వేలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం నుండి మధ్యాహ్నభోజన కార్మికులు ర్యాలీగా బయల్దేరి రంగా థియేటర్ చౌరస్తా వద్ద నిర్వహించిన రాస్తారోకో పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు దాసరిశ్రీనివాస్, తిరుపతమ్మ, అన్నపూర్ణమ్మ, కుసుమకుమారి, రోజా, వీరభద్ర, షేక్, సైదమ్మ పుష్ప, తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో..

అక్రమ వెంచర్లను తొలగించాలని నిరసన



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన అక్రమ వెంచర్లను తొలగించాలని మంగళవారం ఆర్డీఓ కార్యాలయం, మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు 23 వ వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్య, మూడోవాడు సంపత్‌రెడ్డి కూర్చుని నిరసనతెలిపారు.అనంతరం ఆర్డీఓ కార్యాలయానికి వచ్చిన జేసీకి విషయం తెలియజేశారు.మున్సిపల్ కమిషనర్‌కు కూడా అక్రమ వెంచర్ల ఏర్పాటు గురించి తెలియజేయగా వెంటనే స్పందించిన కమిషనర్ వెంకటేశ్వర్లు జేసీబీతో వెంచర్ల దగ్గరకు వెళ్లి వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన రోడ్లను హద్దురాళ్ళను తొలగించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు శ్రీనగర్‌కాలనీ,చింతలబజార్, మేళ్లచెరువు రోడ్డు, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసినా ఏ ఒక్క వెంచర్ కు కూడా డీటీసీపీ అనుమతిలేదన్నారు.పట్టణానికి చెందిన ప్రజలను మభ్యపెట్టి ప్లాట్లు విక్రయిస్తున్నారని,దీంతో వాళ్ళ తదుపరి ఇండ్లు కట్టుకోవాలని వెళ్లితే అధికచార్జీలు చెల్లించాల్సి రావడమే కాకుండా అనుమతులు సకాలంలో రావడం లేదన్నారు.మున్సిపాలిటీ అధికారులు ఈ వెంచర్ల యజమానులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనుమతులు లేకుండా పట్టణంలో ఎవరు వెంచర్లు ఏర్పాటు చేసినప్పటికీ మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలు కూడా అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేసినష్టపోవద్దన్నారు.అక్రమ వెంచర్ల వల్ల మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయంతో పాటు మున్సిపాలిటీకి కేటాయించాల్సిన లేఔట్ స్థలం కూడా రావడంలేదన్నారు. అనుమతులు ఉన్న ప్లాట్లు మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీపీపీఎస్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నృసింహుని నిత్యకల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలో శ్రీలక్ష్మీనర్సింహాస్వామి వారి నిత్యకల్యాణం మంగళవారం శాస్రోక్తంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనర్సింహామూర్తి, ఆంజనేయచార్యులు పాల్గొన్నారు.



ఘనంగా సీత్లా భవాని పండుగ

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని సేవలాల్‌తండాలో గిరిజనులు సీత్లాభవానీ పండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఆశాడమాసంలో ఈ పండగను అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకుంటారు. గ్రామ పొలిమేర వద్ద గిరిజనుల ఆరాధ్య దేవతలను ఏడుగుర్ని ప్రతిష్ఠించి ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోతు కవిత అనిల్‌నాయక్ మాట్లాడుతూ సీత్లా భవానీ పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న గిరిజన, లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతి రూపంగా నిలిచే పండుగ అన్నారు.ఈ కార్యక్రమంలో తండా పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు సోమపంగు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య, మండలఅధ్యక్షులు ముత్తయ్య, కరీం, కొండలు, రామారావు,సరేష్,చందు, శ్రీను, బాబు, నాగరాజు, లాజరు, సైదులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండలకేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మె 6 వ రోజుకు చేరుకుంది.సమ్మెకు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండలకన్వీనర్ కొండేటి



చివ్వెంలలో..

ఉపేందర్, జీపీ సంఘం నాయకులు కాంపాటి సాగర్, బొప్పని రాంబాబు, మర్రిభిక్షం, కోడి ఉప్పలయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్: జీపీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా



హుజూర్‌నగర్‌లో...

ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్ సంఘీభావం తెలిపారు.హుజూర్‌నగరకు వచ్చిన అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.హసన్‌మియా, కొప్పుల, వీరారెడ్డి, వెంకట్ రెడ్డి, వీరస్వామి, మరియమ్మ ,లాజర్, కనకయ్య,మట్టయ్య,మేరమ్మ, రవి,సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య,నాగరాజు, ఆర్.సైదులు, రంగారెడ్డి,పున్నయ్య, సైదులు ,శ్రీను ,నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు,రామయ్య, మరియమ్మ, రవి, నాగరాజు,రామారావు, నాగరాజు, వినోద్,వెంకన్న, వీరారెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య ,నాగేశ్వరావు, భూపాల్ ,అంజి, గోపులు, ప్రసాద్, కొండలు ,ఎల్లమ్మ ,రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు పాల్గొన్నారు.

చిలుకూరు: జీపీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.రాధాకృష్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నార సాని వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) ఆచర్లగూడెం గ్రామకార్యదర్శి గట్టులింగయ్య పాల్గొన్నారు.



మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-తిరుమలగిరి

మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసులు నమోదు చేస్తామని తిరుమలగిరి ఎస్సై వై.ప్రసాద్ అన్నారు. మంగళవారం సాయంత్రం తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని మోత్కూర్ రోడ్ లో నిర్వహించిన వాహనాల తనిఖీ సందర్భంగా ఆయన వాహన యజమానులతో మాట్లాడారు . నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవుతారని ఆయన అన్నారు. అలాగే ఆటో యజమానులు తమ ఆటోలలో పరిమితికి మించి కూలీలను ప్రయాణికు లను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని అని అన్నారు. కొంతమంది ఆటోలో కూలి పనులకు వెళ్లే కూలీలను 15 నుండి 20 మంది వరకు తరలిస్తున్నారని ఒకవేళ ప్రమాదం జరిగితే వారి కుటుంబాలు వీదిన పడతాయని అని చెప్పారు. ఇప్పటికైనా వాహనదారులు నిబంధన ప్రకారం ప్రయాణికులను కూలీలను తరలించాలని ఆయన కోరారు. ప్రతి వాహనాదారుడు డ్రైవింగ్ లెసన్స్ తో పాటు యూనిఫామ్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు కచ్చితంగా తమ వెంట ఉంచుకోవాలని ఆయన కోరారు. వాహన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని అలాగే మైనర్లకు వాహనాలను నడిపితే తల్లిదండ్రులే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.



జనాభా నియంత్రణ అందరి బాధ్యత

నవతెలంగాణ-తుంగతుర్తి

జనాభా నియంత్రణ అందరి బాధ్యత అని డాక్టర్ ఝాన్సీ అన్నారు.ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.జనాభా నియంత్రణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.దేశ జనాభా నియంత్రణతోనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుందన్నారు.సీజనల్‌వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నిర్మల్‌కుమార్,పీహెచ్ఎన్ సైదమ్మ,హెచ్ ఈఓ సముద్రాల సూరి,జయానంద్, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమయ్య చారి,యాదగిరి, నవీన్, భాస్కర్, నాగరాజు, ఏఎన్ఎంలు భారతి, రజిత,జయమ్మ,రూప, స్వాతి, స్వప్న, ఆఫ్రీన్, స్వర్ణలత, ఉమ, మౌనిక, నాగలక్ష్మి శైలజ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలకు కొమ్ముగాస్తున్న డీఈఓ

నవతెలంగాణ-సూర్యాపేట

కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలకు డీఈఓ అశోక్‌కుమార్ కొమ్ముగాస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ విమర్శించారు.విద్యాసంస్థల్లో జరుగుతున్న అక్రమాలను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వెలుగులోకి తీసుకొచ్చిన ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో డీఈఓ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆయా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక 60 అడుగుల రోడ్డులో డీఈఓ అశోక్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ యదేచ్ఛగా ఫీజుల దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.కనీస మౌలిక వసతుల కల్పన జరగడంలేదని పేర్కొన్నారు. పాఠశాలల్లోనే దుకాణాలు తెరిచి షూ, బెల్ట్, పాఠ్య పుస్తకాలను వేలాది రూపాయలకు విక్రయిస్తున్నారని విమర్శించారు.అర్హత లేని ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తున్నారని దీనివల్ల విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల దందా నడుస్తుందన్నారు.సూర్యాపేట డీఈవో అశోక్, ఏడీ శైలజ విద్యాసంస్థల యాజమాన్యాల నుండి ముడుపులు తీసుకుని వారికి వత్తాసు



పలుకుతున్నారన్నారని విమర్శించారు.సోమవారం జిల్లాకేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో పుస్తకాల విక్రయాన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకొని సాక్ష్యాధారాలతో కలెక్టర్,డీఈఓలకు అందించినా ఇంతవరకు ఆ పాఠశాల యాజమాన్యంపై ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు బానోత్ వినోద్ నాయక్, తాళ్లవినయ్, దూదిపాళ్లప్రవీణ్, మేడిపల్లిఉపేందర్, ఉజ్వల్, తగేళ్ల శివ, అనిల్, సాయి, వినయ్, గోపి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పథకమే

• డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పథకమేనని, ఉచిత విద్యుత్‌కు పేటెంట్ హక్కు కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అమెరికాలోని ఎన్ఆర్ఐ ల సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్ గురించి మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ వక్రీకరిస్తోందని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి తెలంగాణలో 8 గంటల ఉచిత విద్యుత్ సరిపోతుందని చెప్పడం జరిగిందని తెలిపారు.కానీ కాంగ్రెస్ 24 గంటలకు ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వమే ఉచిత విద్యుత్ ప్రారంభించిన విషయం బీఆర్ఎస్ నాయకులకు గుర్తుండాలని కోరారు.వైస్సార్ ఉచిత విద్యుత్ కోసం పోరాటం చేస్తుంటే కేసీఆర్ చంద్రబాబు పక్కన ఉన్నాడని, మరీ ఆ రోజు కేసీఆర్ ఏం చేశాడని ఆరోపించారు.రైతులను తప్పు దోవ పట్టించడానికే మంత్రి కేటీఆర్ ఇలాంటి చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని, దీన్ని ఎవ్వరూ నమ్మే పరిస్థితి లో లేరని తెలిపారు.





అక్రమ వెంచర్ల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ : మున్సిపాలిటీపరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న వెంచర్లయాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు జక్కుల వీరయ్య, కోతి సంపత్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ప్రభుత్వ, మున్సిపల్ శాఖ నిబంధనలను పట్టించుకోకుండా పట్టణంలో వెంచర్లు ఏర్పాటు చేసి యథేచ్ఛగా ప్లాట్లను విక్రయిస్తున్నారన్నారు.గుంటలలో ప్లాట్లను విక్రయించి రిజిస్ట్రేషన్లు చేయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ నుండి అనుమతులు లేకుండా ఈ తరహా దందా నిర్వహిస్తూ మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని తెలిపారు.ఇప్పటికే కొన్ని స్థలాలు అన్యాక్రాంతమైనందున పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకురావడం జరిగిందని, అధికారులు కాలయాపన చేస్తూ పట్టించుకోవడం లేదన్నారు. స్పందించిన ఏజేసీ మోహన్‌రావు ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అక్రమ వెంచర్లను పరిశీలించి వెంచర్ల హద్దులను తొలగించారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ పనితీరుపై ప్రజల్లో అపోహలు తొలగించాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించి, అపోహలు తొలగించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డి.మోహన్‌రావు అన్నారు.మంగళవారం ఆర్డీవో కార్యాలయం ముందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రచారజాతాను ఆయన ప్రారంభించి మాట్లాడారు.జిల్లావ్యాప్తంగా ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రజల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పని తీరుపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.యంత్రాల ద్వారా ఓటు వేసే విధానం యంత్రాల పనితీరు పారదర్శకతపై ఈ ప్రచారజాతాలో అధికారులు అవగాహన కల్పిస్తారన్నారు.ఓటేసి తర్వాత ఓటరు వేసిన అభ్యర్థి గుర్తుకే ఓటు నమోదైంది, లేనిది కూడా ఈ యంత్రాల ద్వారా తెలియజేయాలని తెలిపారు.నియోజకవర్గంలో ఆరు మండలాలకు రెండు ఆటోల ద్వారా గ్రామగ్రామాన ప్రచారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఏఓ దేవకర్ణ, తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్ద స్వామి

నవతెలంగాణ -భువనగిరి రూరల్



కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోట పెద్ద స్వామిని నియమిస్తూ మంగళవారంఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 25ఏండ్ల నుండి కాంగ్రెస్ పార్టీ లో బలోపేతానికి కృషి చేస్తున్న కోట స్వామి కి ఈ పదవి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

నేడు కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్నా భోజన కార్మికుల ధర్నా

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నేడు కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు కోరారు. మంగళవారం మండలకేంద్రంలో మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. కార్మికులకు ఒక్కో పాఠశాలలో లక్షల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కనీసం వేతనాల జీవోను అమలు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంజమ్మ వెంకటమ్మ లక్ష్మీబాయి వెంకటమ్మ. భూలక్ష్మి సర్వజన జయమ్మ తదితరులు పాల్గొన్నారు .

మురుగు కాల్వను నిర్మించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణకేంద్రంలో ముగురుకాల్వ శిథిలమైందని , నూతనంగా కాల్వను నిర్మించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, సింగిల్ విండో మాజీ చైర్మెన్ మోరిగాడి చంద్రశేఖర్ కోరారు. ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణకేంద్రంలోని 11, 12 వార్డుల్లో పెద్దమ్మ వాడ ,రంగనాయక వీధి, కుమ్మరి వాడ లోని మురుగుకాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వలో ఎప్పటికప్పుడు పూడిక తీసి శుభ్రం చేయకపోవడం వల్ల వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు ఈ కాలువల విస్తీర్ణం వరద నీటికి సరిపోక మున్సిపాలిటీలోని 11,12 వ వార్డు లోని రంగనాయక వీధి పెద్దమ్మ గుడి కుమ్మరివాడ లోని అనేక కాలనీలు జలమయమవుతున్నాయన్నారు., కేవలం వరదలు వచ్చినప్పుడు హడావిడి చేయకుండా ముందుగా వరద నీరు సాఫీగా పోయే విధంగాకాల్వలను నిర్మించాలని డిమాండ్ చేశారు. దడిగే మల్లమ్మ ఇంటి నుండి ఈదమ్మ గుడి వరకు కాల్వ నిర్మాణం కోసం శంకుస్థాపన శిలాఫలకం వేసినప్పటికీ పనులు ప్రారంభించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాల్వల పక్క ఉన్న స్థలం కబ్జాకాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మోరిగాడి రమేష్ ,ఘనగాని మల్లేష్ ,తాళ్లపల్లి గణేష్ , ఘనగాని రాజు ,ఎండి మతిన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయం

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రజా సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డు అభివృద్ధి కోసం ఆ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ రాజు ఆధ్వర్యంలో వార్డులోని వినాయకనగర్ కాలనీ ప్రజలు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని హైద్రాబాద్‌లోని నివాస గృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే వినాయక నగర్ కాలనీలో సీసీ రోడ్లు, అంతర్గత డ్రయినేజీ, కరెంట్ స్థంభాల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటనర్సింహారావు, కానుగు నర్సింహా, మిర్యాల శ్రీహరి, బాలగోని శ్రీనివాస్, కొత్త నర్సింహా, కోడి కృష్ణ, వనం మధు, మంచికంటి శంకర్ పాల్గొన్నారు.

దత్తతగ్రామంలో అభివృద్ధి ఉత్తదే

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ- ఆలేరురూరల్



2014 ,2018 లో స్థానిక ఎమ్మెల్యే గొలనుకొండ గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి మాత్రం ఉత్తదే అన్న విధంగా పని చేసిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆరోపించారు. మంగళవారం మండలంలోని గొలనుకొండ గ్రామంలో వాటర్ క్యాన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. మసీదు, ఆలయంలో పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రజలకు 600 వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక రైతులు, విద్యార్థులు ,మహిళలు మోసపోయారన్నారు. రెండుసార్లు రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి స్థానిక ఎమ్మెల్యే కూడా రెండుసార్లు గెలిచి అభివృద్ధి ఏమి చేసిందని ప్రశ్నించారు. గ్రామంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని తెలిపారు. ఒక్కసారి ఆశీర్వదిస్తే మీకు సేవకుడలాగా ఉండి పని చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు పద్మ, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర రాజు ,టౌన్ అధ్యక్షుడు ఏజాజు, ఎంపీటీసీ బాకీ లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షుడు మాటూరి కృష్ణమూర్తి ,యూత్ అధ్యక్షుడు బలంతుల అశోక్ ,ఓ బి సి సెల్ మండల అధ్యక్షుడు బందారపు మధు, పార్టీ సీనియర్ నాయకులు లగాని కుమార్, వార్డు సభ్యులు మహేశ్వరి ,కవిత ,నాయకులు అశోక్, హరిబాబు, అంజిరెడ్డి, శ్రీనివాస్ ,రవి, వెంకటేష్, ఉప్పలయ్య సిద్దారెడ్డి ,రామకృష్ణ ,బిక్షపతి ,లింగం, శివకుమార్, జానీ పాల్గొన్నారు.

టీజీపీజేఏసీ మహాధర్నా ను విజయవంతం చేయండి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నేడు జరిగే టీజీపీజేఏసీ మహాధర్నా విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి రమేష్ , కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు పట్టణంలో మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మహా ధర్నా ను సెక్రెటరీ జనరల్ డి. సుధాకర్ ప్రారంభిస్తారని ,వక్తలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సంఘం చైర్మెన్ కే. లక్ష్మయ్య , ఎక్స్ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ హాజరు కానున్నట్లు చెప్పారు.ప్రకటన విడుదలచేసిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు, భాస్కర్ రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రాజయ్య ,కే .సత్తయ్య ,జగన్మోహన్, జి .లక్ష్మీనారాయణ, డి .నరసయ్య, పి .బిక్షపతి ,ఎండి .అలిముద్దీన్, రామచంద్రయ్య , అంజయ్య, మల్లేశం ఉన్నారు.

పూర్ణగిరి దేవాలయ కమిటీ చైర్మెన్‌గా లక్ష్మీనారాయణగౌడ్

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలోని శ్రీ పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆలయ చైర్మెన్‌గా రెండవసారి అతికం లక్ష్మీనారాయణ గౌడ్, దేవాలయ ధర్మకర్తలుగా జిట్టా చంద్రారెడ్డి, కంబాలపల్లి మంగమ్మ, పబ్బతి జంగయ్య , సురూపంగా సత్తెమ్మ,ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ కుమార్ శర్మ గా నియామకాన్ని ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు అతికము లక్ష్మీనారాయణ గౌడ్ తెలిపారు. పూర్ణగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ సన్నిధిలో ఎండోమెంట్ అధికారి సుమతి వారు ధర్మకర్తల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పబ్బతి రాములు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బబ్బురి రమేష్ గౌడ్, కంబాలపల్లి ఆంజనేయులు, బత్తిని బాలరాజు గౌడ్ ,సురూపంగా వెంకటేష్, తెలుజూరి మల్లేష్, నాగు శ్రీనివాస్, బత్తిని కుమార్, ఎల్లంల చంద్రపాల్ ,జక్కజంగారెడ్డి, ఆకుల శ్రీను, స్రూపంగా భాస్కర్, ఎల్లంల జంగయ్య, బత్తిని వెంకటేష్ గౌడ్, కంబాలపల్లి శంకరయ్య, ఉడతల బాలరాజ్, కంబాలపల్లి మల్లేష్ యాదవ్ ,ఎల్లంల మహేష్, ,కంబాలపల్లి శివ, ఎల్లంల సురేష్, పబ్బతి కొండల్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, విజ్ఞాన పాఠశాల కరస్పాండెంట్ రాంరెడ్డిలు కోరారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రశాంత్‌నర్సింగ్ హోమ్‌లో మంగళవారం డాక్టర్ సీహెచ్ ఉపేందర్, డాక్టర్ సీహెచ్ ప్రశాంత్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని మలక్‌పేటలోని యశోద హాస్పిటల్స్ వారు స్థానికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైద్యపరీక్షలు చేసుకొని మాట్లాడారు. సుమారు 250 మంది ఉచితంగా పరీక్షలు చేసుకున్నట్లు డాక్టర్ సీహెచ్ ఉపేందర్ వెల్లడించారు. డాక్టర్ షోయబ్, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ రత్నమాల, ఉమాదేవిల ఆధ్వర్యంలో వివిధ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

నవతెలంగాణ-మోత్కూరు

పుస్తక పఠనంతోనే విజ్ఞానం పెంపొందుతుందని, ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని హెచ్ఎం ఇ.రాంప్రసాద్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మోత్కూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు పుస్తక పఠనం ప్రాముఖ్యతను వివరిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు, యువత ఎక్కువగా పుస్తకాలు చదవడం లేదని, గ్రంథాలయాల్లో మెటీరియల్ ను ఉపయోగించుకుని పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథక లబ్దిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

గృహలక్ష్మి పథకంలోని లబ్దిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య భవన్, భువనగిరిలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు, బీసీలకు లక్ష రూపాయల రుణం, గృహ లక్ష్మీ పథకం లబ్దిదారుల ఎంపిక శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు కాకుండా గ్రామాలలో సభలను నిర్వహించి ఎంపిక చేయాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల పైన అనేక భారాలు మోపుతున్నారని



రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెంచడంతో సామాన్య మానవులు ఒక్క పూట తిండి కూడా తినలేని పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ చిట్యాల నుండి భువనగిరి వరకు అనాజిపురం గ్రామం మీద వస్తున్న నేషనల్ హైవే అనాజిపురం దగ్గర గుంతలు పడి అనేక ప్రమాదాలకు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య , కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, అబ్దులపురం వెంకటేష్ , మోటె ఎల్లయ్య , జిట్టా అంజిరెడ్డి, కొండపురం యాదగిరి పాల్గొన్నారు.



రోడ్లు ఊడ్చుతూ స్కూల్ స్వీపర్ల నిరసన

నవతెలంగాణ -భువనగిరి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్కూల్ స్వీపర్లు మంగళవారం జెడ్పీకార్యాలయం ఎదుట రోడ్లు ఊడ్చుతూ నిరసన తెలిపారు. స్కూల్‌స్వీపర్లు చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు మల్లేశం మాట్లాడుతూ స్కూల్స్ స్వీపర్లకు అతి తక్కువ వేతనం ఇస్తూ ప్రభుత్వం చాకిరీ చేయించుకుంటుందన్నారు. నెలకు కనీస వేతనం రూ. 27 వేలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు గాదె చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి వడ్డేమాను నరసింహ,ఉపాధ్యక్షులు బైరు జంగయ్య,సహాయకార్యదర్శి ఐ వెంకటేష్,కోశాధికారి తుమూకుంట రమేష్,కార్యవర్గ సభ్యులు బాలమని,తడక బిక్షపతి,మల్లెల స్వామి, వి బిక్ష పతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేరికలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో యువకులు ఆ పార్టీలో చేరారు. ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.బీర్ల ఐలయ్య చేస్తున్న సేవ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్‌లో చేరినట్టు యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ,కార్యకర్తలు పాల్గొన్నారు.

జీపీ కార్మికులతో చర్చలు జరపాలి

నవతెలంగాణ- వలిగొండ

గ్రామపంచాయతీ కార్మికులు కనీస వేతనాల కోసం తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెను ప్రభుత్వం వెంటనే విరమింపజేసేందుకు చర్చలు జరపాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పైళ్ల గణపతి రెడ్డి , సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరకుంది. ఈ సమ్మెకు సీఐటీయూ, సీపీఐ(ఎం) నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్టీపర్పస్



భువనగిరిరూరల్

విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతన జీవో ప్రకారం 19500 కార్మికులకు ఇవ్వాలని, అర్హులైన కారోబార్లను బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,బుగ్గ చంద్రమౌళి దుబ్బ లింగం,వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రాదారపు మల్లేశం,వేముల లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి జీపీ ఉద్యోగ, కార్మిక జిల్లా జేఏసీ చైర్మెన్ దాసరి పాండు డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీకార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 6వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన



వలిగొండ

మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వైఖరి వీడి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రెడ్డెరమైన ఐలయ్య, బొల్లెపల్లి స్వామి, మహేందర్, ఎల్లేష్ , కోటేష్ ,కుమార్, బుజ్జమ్మ ,అనిత ,రేణుక ,లక్ష్మి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ముఖ్యమంత్రి కళలోకి వెళ్లి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరింపచేయాలని కోరుతూ మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని వలిగొండ రోడ్డులో అంబేద్కర్ విగ్రహానికి గ్రామ పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, రైతుసంఘం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం మండలకార్యదర్శి బొజ్జ బాలయ్య, సీఐటీయూ జిల్లాకమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహా, గుడ్డేటి పాపయ్య, ఎర్ర రాజు, దానయ్య, దశరథ, సాయిలు, నవ్య, మారమ్మ, ఆండాలు, వెంకటమ్మ యాదమ్మ, లక్ష్మమ్మ, రాములు పాల్గొన్నారు.



చౌటుప్పల్

జనాభా పెరుగుదలతో అనర్థాలు

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్/భువనగిరి

జనాభా పెరుగుదల వల్ల కలిగే అవసరాలు, అనర్థాలు, సామాజిక అసమానతలు, ఆర్థిక సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనాభా పెరుగుదల వల్ల కలిగే అవసరాలు, అనర్థాలు, సామాజిక అసమానతలు, ఆర్థిక సమస్యలు, పరిపాలన అంశాలు, ప్రకృతి అవసరాలు, మౌలిక వసతులు, జీవన ప్రమాణాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా. మల్లికార్జున రావుమాట్లాడుతూ ప్రపంచ జనాభా ప్రతి పన్నెండు సంవత్సరాలకు 100 కోట్ల జనాభా అధనంగా చేరుతుందన్నారు. ప్రస్తుతం దేశ జనాభా 140 కోట్లు ప్రపంచ జనాభాలో 17.85 శాతం ఉన్నదన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీకార్యకర్తలు, అర్హులైన దంపతులకు కుటుంబనియంత్రణ,



సంక్షేమ పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన దంపతులకు నగదు,ప్రశంసా పత్రం,ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్యాధికారులు,సిబ్బందికి మెమెంటో ,ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ,ఆరోగ్య శాఖాధికారి డా.యశోద, ప్రోగ్రాం అధికారులు డా. పరిపూర్ణ చారి, డా. పాపారావు, డా. వినోద్, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

చలమల్లకృష్ణారెడ్డిపై విమర్శలు సరికాదు

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

నియోజకవర్గంలో చలమల్ల కృష్ణారెడ్డి ఎదుగుదలను చూసి జీర్ణించుకోలేని కొందరు స్థాయికి మించి విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు ఏపూరి సతీష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. చలమలను విమర్శిస్తే సూర్యునిపై ఉమ్మేసినట్లే ఉంటుందన్నారు. చలమల్ల కృష్ణారెడ్డి నాయకత్వంలో త్వరలో నిర్వహించనున్న ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రములో జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాల కృష్ణ,సీనియర్ నాయకులు రాసమళ్ళ యాదయ్య,ఎండీ అక్బర్ అలీ, జింకల మారయ్య ,బిట్టు సత్యనారాయణ,చాపల నర్సింహా, గూడూరు వెంకట్ రెడ్డి,బద్దుల శ్రీధర్ యాదవ్,ఉదావత్ పాండు నాయక్,కాట్రోత్ సేవ,కాట్రోత్ రవి,విరమళ్ళ స్వామి,జింకల శ్రీనివాస్,ఎర్ర వెంకటేష్,చిలివేరు నర్సింమ, కురిమిద్దె గోపాల్,ఐతరాజు చంద్రయ్య, జక్కార్తి రాజు, మెరుగు జంగయ్య, కరెంటోతూ రమేష్ జరుపులా వినోద్, జరుపుల జగన్, గ్రామశాఖ అధ్యక్షులు, జక్కిడి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ- రాజాపేట

తెలంగాణ రైతులకు కేసీఆర్ సారథ్యంలో అమలవుతున్న 24 గంటల కరెంట్ గురించి అమెరికాలో తానా సభల్లో కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నిరసనగా మంగళవారం మండలకేంద్రంలోవ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతాంగానికి ఇస్తున్న 24 గంటలు అవసరం లేదు మూడు గంటల కరెంటు మాత్రం ఇస్తే సరిపోతుందని వ్యాఖ్యానించడం కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఉన్న కపట ప్రేమ అర్థమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ ,మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, గుంటి మధుసూదన్ రెడ్డి ఎర్ర గోకుల జస్వంత్ ,యువజన విభాగం అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, గుర్రం నరసింహులు, బెడిద వీరేశం, ఎర్ర గోకుల రాజు రేడ్డబోయిన రాజు, గోపగాని యాదగిరి, బాల్డ్ సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : రైతులు బాగు పడుతుంటే చూసి ఓర్వలేకనే టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, మున్సిపల్ చైర్మెన్ వస్పర్ శంకరయ్య అన్నారు.మంగళవారం స్థానిక ఆలేరు బస్టాండ్ చౌరస్తాలో తెలంగాణ రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతకింది మురళి , కౌన్సిలర్ బేతి రాములు, సీనియర్ నాయకులు రమణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పత్తి వెంకటేష్, కుండే సంపత్, దయ్యాల సంపత్, పూల శ్రావణ్, సీస సత్తయ్య, హేమెంధర్ , సంతోష్, శివ మల్లు, ఫయాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలోని బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె మల్లేశం ఎక్స్ ఎంపీటీసీ మామిడాల అంజయ్య , తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రైతాంగ సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బీఆర్ఎస్ ఉప సర్పంచ్ జూపల్లి భరత్ అన్నారు.రైతులకు 8 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తే సరిపోతుందని చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మంగళవారం మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బాల్ నరసయ్య,గ్రామం శాఖ అధ్యక్షులు కుక్కదువు ఉపేందర్ ముదిరాజ్, గొడుగు చంద్రమౌళి, సోలిపేట సర్పంచ్ పూడూరు నవీన్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మైలారం రామకృష్ణ, బొనంకూర మల్లేష్, కూర వెంకటేష ముదిరాజ్, బెజ్జంకి పాపిరెడ్డి, బొర్ర నరసింహ, మైలారం నరసింహ,



బొమ్మలరామారం

తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: వ్యవసాయానికి ఇచ్చే 24 గంటల ఉచిత విద్యుత్పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డిదిష్టిబొమ్మపే దహనం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ మాట్లాడారు. వ్యవసాయానికి 24 గంటలకరెంట్ అవసరం లేదని, మూడు గంటల కరెంట్ మాత్రం సరిపోతుందని వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, మార్కెట్ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కూరెళ్ల కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పానుగుల్ల విష్ణుమూర్తి, సర్పంచ్ పేలపూడి మధు, సింగిల్విండో వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మర్రి అనిల్ కుమార్, చింతల విజయభాస్కర్ రెడ్డి, కందుల విక్రాంత్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ దాసరి తిరుమలేష్, కంచర్ల, క్రాంతికుమార్ రెడ్డి, దండ్ల కల్యాణ్, రాంమల్లు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుడూర్ : ఉచితంగా 24 గంటలు కరెంట్ ఇవ్వొద్దని మూడు గంటలు ఇస్తే చాలు అన్న రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలోబీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్,మాజీ ఎంపిటిసి జనార్ధన్ రెడ్డి, ఎంపిటిసి కోఆప్షన్ నెంబర్ ఆంటోని, మండల పార్టీ సీనియర్ నాయకులు,బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌కు డీవైఎఫ్ఐ మద్దతు

జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్

నవతెలంగాణ- బీబీనగర్

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ కు డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇంకా పాఠ్యపుస్తకాలు అనేక స్కూలులో అందలేదని అలాగే పాఠశాలలో మూత్రశాలలో సక్రమంగా లేవని అన్నారు, ఉపాధ్యాయుల సమస్యతో పాఠశాల ఇబ్బంది పడుతుంటే విద్యార్థులు లేక మరికొన్ని పాఠశాలలు మూసివేసే దుస్థితి నెలకొన్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీచర్ , లెక్చరర్ పోస్టులు ఎన్నో ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు టంటం వెంకటేష్, నాయకులు మందకిరణ్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీత్లా పండగ

నవతెలంగాణ -బొమ్మలరామరం

మండలంలోని పిల్లిగుండ్ల తండాలో మంగళవారం సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు.ప్రకృతి, వన దేవతలకు, సాతి భవానీలను ఆరాధించి పెండ్లికాని అమ్మాయిలు నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు, గ్రామ సర్పంచ్,మోతీ మున్య నాయకు ,ఉప సర్పంచ్ బాల్ సింగ్, చిన్న, నరేందర్,రవీందర్, బాల్ సింగ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కార్మికులందరికీ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు

నవ తెలంగాణ-మోత్కూరు

తుంగతుర్తి నియోజకవర్గంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులందరికీ త్వరలోనే ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ సహకారంతో లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేయనున్నారని బీఆర్ఎస్ కేవీ మున్సిపాలిటీ అధ్యక్షుడు బందెల శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో మంగళ వారం కార్మికులసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ గతంలో మృతి చెందిన పలు కార్మిక కుటుంబాలకు రూ.5 లక్షల ప్రమాద బీమా ఇన్సూరెన్స్ అందించి ఆదుకున్నారన్నారు. ఈ సమావేశంలో ఆసంఘం మండల ప్రధానకార్యదర్శి చెడిపెల్లి ఆనంద్, కూరెళ్ల ప్రభాకర్, లారీ యూనియన్ అధ్యక్షుడు నరేందర్, యూనియన్ల నాయకులు మునీరుద్దీన్, శ్రీశైలం, సుబ్బు, భిక్షం, కూరెళ్ల రాములు, యాదగిరి పాల్గొన్నారు.

నూతన దేవాలయంలో మండల పూజలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని ధూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించి శ్రీ సీతారామ, దుర్గా, మహేశ్వర ఆలయం ప్రారంభమయి మంగళవారానికి 41 రోజులైన సందర్భంగా దేవాలయ నిర్మాణకర్త సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, స్వాతి దంపతుల ఆధ్వర్యంలోమండలి పూజలను వేద పండితులు ఇరువంటి రామయ్యశాస్త్రి, హరిప్రసాద్ శాస్త్రి, కార్తీక్ శాస్త్రిలచే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామయ్య, కేశయ్య, మధు, మల్లికార్జున్, బ్రహ్మం, రాంబాబు, వీరయ్య, భాస్కరరావు, లింగయ్య, సైదులు, నాగార్జున, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రంలో నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య కోరారు. మంగళవారం ఆయన మున్సిపల్ కేంద్రంలో మీడియాతో మాట్లాడారు.వ్యాపార వాణిజ్య పరంగా దినదిన అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం మూలంగా నిరుపేదలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో మున్సిపల్ కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎన్నో ఉద్యమాలు నిర్వహించినా పాలకులకు పట్టడం లేదన్నారు.మున్సిపల్‌కేంద్రంలో బస్సు డిపో, బస్‌స్టేషన్, డిగ్రీ కళాశాల,100 పడక ఆస్పత్రితో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కోరారు. అలాగే గ్రామీణప్రాంతాల్లో రోడ్లు సక్రమంగా లేకపోవడం మూలంగా మండలకేంద్రానికి రావడానికి దూరప్రాంతప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్‌కేంద్రంలో ప్రయాణికుల కోసం బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వనంసోమయ్య,మిట్టపల్లిలక్ష్మి,బందెల అబ్రహం, తిపురాల సోమయ్య, పోతరాజువెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల12న రాష్ట్ర వ్యాప్త పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.కేసీఆర్ పాలనలో విద్యారంగం భ్రష్టు పట్టిపోతున్నదని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేయడంతో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులవుతున్నప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.విద్యాసంస్థల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన విద్యావ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోతున్నదని విమర్శించారు.కేసీఆర్ రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని చెప్పి నాలుగేండ్లవుతున్నప్పటికీ ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుమన్,శ్రావణ్ శివ,సాయిరాం,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండల పరిధిలోని ఫత్తేపురం, దాసారం, సోమారం గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో సీఎం సహాయనిది ఆపద్బాంధవునిగా ఆదుకుంటుందన్నారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎంపీపీ లకుమల జ్యోతి భిక్షం, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్‌బాబు, చిల్లేపల్లి సింగిల్ విండో చైర్మెన్, పార్టీ అధికార ప్రతినిధి అనంతు శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు చింతకుంట్ల సోమిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, ఆకుల జగతయ్య గౌడ్, సర్పంచులు పల్లేపంగు నాగరాజు, మచ్చ పాపులు, సోషల్ మీడియా మండలఅధ్యక్షుడు బుడిగె సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామానికి చెందిన బీఅర్ఎస్ యువ నాయకుడు కేసిరెడ్డి కోటిరెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామంలోని ప్రాథమికపాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నల్లపు శ్రీను, రణపంగ సైదులు, గుండు మణిదీప్, సందీప్, మామిడి నవీన్, మామిడి సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-పెన్‌పహాడ్

జీపీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంక కృష్ణ మద్దతుతెలిపారు.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.సమ్మెకు కాంగ్రెస్ ఎంపీటీసీ గద్దల నాగరాజు సంఘీభావం తెలపడంతో పాటు రూ.1000 ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకులశ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ఆ సంఘం మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి మద్దతుతెలిపారు.ఎమ్మార్పీఎస్ నాయకులు కూడా మద్దతు తెలిపి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్: జీపీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు.మంగళవారం పంచాయతీ కార్మికులు మిర్యాలగూడలో చేపట్టిన సమ్మె ఆరవ రోజుకి చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన వారికి మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవినాయక్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి సయ్యద్, ఏఐఎఫ్‌డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ, నాయకులు లింగానాయక్, పోతుకంటి కాశీ, శ్రీను, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల :మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె కొనసాగింది.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ కన్వీనర్ బైరం దయానంద్, గ్రామపంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షులు కార్యదర్శులు శ్రీరాములు, సైదులు, జోలమ్మ, జహీర్, నాగమల్లయ్య, నాగయ్య, పూలమ్మ,సోమమేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె మంగళవారానికి 6వ రోజుకు చేరుకుంది.సమ్మెకు సీపీఐ నాయకులు పల్లా నర్సింహారెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కోశాధికారి జూలూరి వెంకట్రాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఏ. మల్లయ్య, జెళ్ళ వీరయ్య,వి .నర్సింహ,ఎర్ర వెంకటయ్య, ఎన్. శివ,బి. అయోధ్య, ఆర్. బోజ్యా,లక్ష్మి,రమేష్, దేవరాజ్,వెంకటమ్మ, జంగమ్మా, తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నామని, ఈ బంద్ లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ కోరారు.మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో కార్పొరేట, ప్రయివేట్ ఫీజుల దందా కొనసాగుతున్నా... ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం చర్యలు తీసుకోలేదని విమర్శించారు.మంత్రులు ఉపసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనూకులంగా వ్యవరిస్తున్నట్లుగా ఉందని తెలిపారు.విద్యాసంవత్సరం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా యూనిఫారం, పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోతు వినోద్‌నాయక్, తాళ్లవినయ్, ఉజ్వల్, రాము, గోపి, అభి తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: ఈ నెల 12న వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ కు వామపక్ష యువజన సంఘాలు మద్దతు ప్రకటించాయని, బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభమైనా నేటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ తదితర మౌలిక సదుపాయాల కల్పన జరగలేదన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సూర్యాపేటలోని శివజ్యోతి ఆస్పత్రిలో ఎంపీపీ నెమ్మాది భిక్షం కాలుకు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకొని ప్రజాసేవకు రావాలన్నారు.

ఎస్సైకు సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలానికి నూతనంగా ఎస్ఐగా విచ్చేసిన నర్సింగ్ వెంకన్నగౌడ్‌ను మండల పాత్రికేయులు మంగళవారం సన్మానించి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలు శాంతి, భద్రతల పరిరక్షణకు సహకరించాలని మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, పాలకురి రవికుమార్, కొలిపాక వంశీకృష్ణ, కీర్తి యలమచయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్లలో ఐదుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను మంగళవారం సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహారాజు అందజేశారు.ఇటీవల అనారోగ్యం పాలైన షేక్‌ఖాశీం, బి.శారద, బొమ్మకంటిఎల్లమ్మ,షేక్‌జాన్, కాసాని ఎల్లమ్మలకు రూ.1.26లక్షల విలువైన చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోలాహలం కృష్ణంరాజు,యల్లావుల నాగయ్య యాదవ్, బుడిగేనాగులు, గొట్టంప్రకాష్, కుర్రి కాశయ్య, బైరు శ్రీను, నాగయ్య, నరేష్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కోదాడరూరల్ :పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రైతులకు మూడు గంటలు విద్యుత్ ఇస్తే సరిపోతుందంటూ రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దహనం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ రహీం, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, నాయకులు వెంపటి మధు, సంపెట ఉపేందర్‌గౌడ్, వంశీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ :మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, జిల్లానాయకులు మామిడి అంజయ్య, మండల ఉపాధ్యక్షుడు కొండ జానకిరాములు, సర్పంచులు చెన్నుశ్రీనివాసరెడ్డి, బైరెడ్డిశ్రీనివాసరెడ్డి, సుధాకర్, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, మామిడి నాగయ్య, పరందాములు, కీర్తి యలమంచయ్య, రణపంగ సైదులు, దంతాల వెంకన్న, మామిడి శోభన్, ఒగ్గుగోపి, కీర్తి వెంకట్రావు, నిమ్మల ప్రవీణ్, దాసరిశ్రీను, నెమ్మాదివీరబాబు, మామిడి వెంకన్న, యల్లంల జగన్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండలకేంద్రంలోని చౌరస్తాలో మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు శ్రీలత రాములు, జ్యోతి, నరోత్తంరెడ్డి, సరిత,నాగార్జున, నాయకులు ప్రవీణ్, సందీప్‌నేత, దానియేలు, బాబు, యాకూబ్‌నాయక్, త్రిశూల్, సురేందర్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిరాల: మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్, జిల్లా నాయకులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, గుడ్ల వెంకన్న, సూరినేని నర్సింహారావు, రావులవెంకన్న, వడ్డాణంమధుసూదన్, దామెర్లవెంకన్న,వల్లపుయాకయ్య, శిరంశెట్టివెంకన్న, పాదూరి లింగారెడ్డి, భూసానిఉమామహేశ్వర్, సూరినేని తిర్మల్‌రావు, గోల్కొండ మల్లేష్,మల్లు ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాగారం: మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో మండలకేంద్రంలో దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ,గుండగాని అంబయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, పొదిల రమేష్, మండలనాయకులు ఈదుల కిరణ్‌కుమార్, దోమల బాలమల్లు,తరాల ఆంజనేయులు, చిల్లర చంద్రమౌళి, తీగల ప్రశాంత్,బోయిని లింగమల్లు, ఈరేటి అంజి, మల్యాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు ఇస్తుంటే దానికి విరుద్ధంగా విదేశాల్లో తిరుగుతూ ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులను హేళన చేస్తూ మాట్లాడిన దురహంఖరానికి నిరసనగా మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో మంగళవారం సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై నెమ్మికల్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చస్త్రశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తూడి నర్సింహారావు, పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్ మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ ముద్దం కృష్ణారెడ్డి బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ కాసాగాని బ్రహ్మంగౌడ్,బిజిగ సైదులు, సతీష్,ముత్తయ్య, జంగ వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, వీరారెడ్డి, ఉపేందర్, రవి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రాలలో నిరవధిక సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులకు మంగళవారం ఓజో ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుక్కల వెంకన్న రెండు క్వింటాల బియ్యం,20 కిలోల కందిపప్పు అందజేశారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి రన్‌మియా,మన్నెం వేణుయాదవ్, వల్లపుదాసు రామంజిగౌడ్, షేక్ నాగుల్‌మీరా,సౌదాసోత్ రవి నాయక్, యాసరపు సుధాకర్,బొమ్మకంటి సైదులు ముదిరాజ్,కానుగు అనిల్‌గౌడ్,పిల్లుట్ల సాయిబాబా,బాబునాయక్, రాజునాయక్, ఆదూరివెంకన్న, చంద్రశేఖర్‌నాయక్, భూక్యా మహేష్,తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణకు కృషి చేయాలి

నవతెలంగాణ-అనంతగిరి

కుటుంబనియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి లక్ష్మీప్రసన్న అన్నారు.ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.చిన్న కుటుంబం చింత లేని కుటుంబమని, రోజురోజుకు పెరుగుతున్న జనాభా వల్ల వనరులు తగ్గుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారులు డాక్టర్ రాగ, మౌనిక,రత్నమేరీ,కళావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ,మహేష్, మంజుల, రాధా, మంగ,మహేశ్వరి,గీత పద్మావతి, రమాదేవి, జ్యోతి శైలజ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల మొండి వైఖరి విడనాడి వంట కార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మె 2వ రోజు వంట కార్మికులు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, వంట కార్మికులు జిన్న కృష్ణ, సంధ్య, లక్ష్మి, అనసూర్య, రాజమణి, పుష్ప, కాజల్ పాల్గొన్నారు.

మోత్కుపల్లి జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ- ఆలేరుటౌన్

మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు జన్మదినం సందర్భంగా మంగళవారం మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ గదపాక నాగరాజు ఆధ్వర్యంలో అభిమానులు కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్,బీఆర్ఎస్పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, రైతు విభాగం అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలను విడుదల చేయాలి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకుఅన్నం వడ్డిస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలను విడుదలచేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో మాట్లాడుతూ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు .

మంత్రి శ్రీనివాస్ యాదవ్‌కు ఆహ్వానం

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

13వ తేదీన ఆలేరులో జరగబోయే వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ని ఆహ్వానిస్తూ మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, , వైఎస్‌చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాసులు హైదరాబాదులో మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆహ్వాన పత్రం అందజేశారు. శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదం అందజేశారు.

శ్రీరాముల జ్యోతి అయోధ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - అడ్డగూడూర్

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య , పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్ బాణాసంచా కాలుస్తూ, కేకు కట్ చేసి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పూల పెళ్లి జనార్దన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మాదాను ఆంథోని , గ్రామ శాఖ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి , బిఆర్ఎస్ నాయకులు విద్యాసాగర్ , గూడెపు పరమేష్, బి.అరవింద్, పయ్యావుల రమేష్, నరేందర్, పాల్గొన్నారు.

చలమల్ల ప్రజల మనస్సు గెలవలేరు

నవతెలంగాణ సంస్థాన్ నారాయణపురం

చలమల్ల కృష్ణారెడ్డి రాజకీయ నాయకుడు కాదు రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని ఐఎన్టియుసి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్.కే బడేసాబ్ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో కృష్ణారెడ్డికి వ్యతిరేకంగా నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.చలమల్ల కృష్ణారెడ్డి డబ్బులతో పదవిని తెచ్చుకున్నంత మాత్రాన నియోజకవర్గ ప్రజల ఆదరణ పొందలేరన్నారు.ఈ సమావేశంలో బీసీ విభాగం మండల శాఖ అధ్యక్షులు రత్తెపల్లి యాదయ్య యువజన విభాగం అధ్యక్షులు అందే నరేష్ యాదవ్, నాయకులు గుత్త రవీందర్ రెడ్డి నర్రి జగదీష్ ఎనుముల శంకర్ రెడ్డి బైక్ అని నరేందర్ మైలారం రాములు జక్క నాగభూషణం గడ్డం శంకరయ్య బైక్ అని సైదులు జక్కిడి నర్సిరెడ్డి చిలువేరు సోమయ్య మాధగోని లక్ష్మయ్య చింత కింద లింగస్వామి తదితరులు ఉన్నారు.

నార్నే బాధితులకు న్యాయంచేయాలి

నవతెలంగాణ-బీబీనగర్

నార్నే ఎస్టేట్ తో మోసపోయి పోయిన బాధితుల కోసం గత 13 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్ననని అయినా ఎలాంటి న్యాయం జరగకపోవడంతో తాను న్యాయం కోసం ఆమరణ నిరాహార దీక్ష కు వెళుతున్నట్లు నార్నే బాధితుల సంఘం అధ్యక్షుడు పంజాల సురేష్ గౌడ్ అన్నారు, మంగళవారం స్థానిక పి ఆర్ జి గార్డెన్లో నార్నే బాధితుల సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ నార్ని ఎస్టేట్ యాజమాన్యం ద్వారా మోసపోయిన వారందరికీ అఖిలపక్షం నాయకులు అండగా ఉంటామన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు కన్వీనర్‌గా పంజాల సురేష్ గౌడ్, కో కన్వీనర్ గా బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, టిడిపి మండల అధ్యక్షుడు జొన్నవాడ భాస్కర్ రెడ్డి, అలాగే కార్యవర్గ సభ్యులుగా చింతల లక్ష్మీనారాయణ, బొమ్మగాని బస్వయ్య గౌడ్, నెల్లుట్లా సుధాకర్, బెండ ప్రవీణ్, తాళ్ల వెంకటేష్ గౌడ్, పంజాల సదానందం గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, నార్నే బాధితులు తదితరులు పాల్గొన్నారు

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ - అడ్డగుడూర్

జీపీకార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వమే కార్మికులకు రూ.19000జీతం అయితే వారి నిత్యావసర అవసరాలు తిరుగతాయని చెప్పిందని అదే ప్రభుత్వం వారికి రూ.85000జీతభత్యాలు ఇస్తే వాళ్ల ఏ విధంగా జీవనం సాగిస్తారని ప్రశ్నించారు. సీఐటీయూ ఎల్లప్పుడు పేద ప్రజల పక్షాన కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని ఈ సమ్మెకు పూర్తి మద్దతు ఇచ్చి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట:మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద జీపీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె మంగళవారం 6వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు కాంగ్రెస్ మండల నాయకులు మద్దతు తెలిపి తెలిపారు. కార్మికులకు బుడిగే పెంటయ్యరూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నేమిలే మహేందర్ గౌడ్ రాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుడిగే పెంటయ్య ,ఎర్రోళ్ల బాబు, ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇంజ నరేష్, ఓబీసీ మండల ప్రెసిడెంట్ బొంత సుధాకర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా సెక్రటరీ రవీంద్ర నాయక్, రంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు

.భూదాన్‌పోచంపల్లి : జీపీ, మధ్యాహ్నభోజన కార్మికల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు కోరారు. కనీస వేతనాలు ఇవ్వాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ , మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికులకు కనీస వేతనమివ్వాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చచేశారు.

ఈ కార్యక్రమంలో స్వామి నరసింహ భీమయ్య బాబు అంజమ్మ వెంకటమ్మ కవిత జయమ్మ తదితరులు పాల్గొన్నారు

అడ్డగూడుర్ : మండల కేంద్రంలో ఆరు రోజుల నుండి గ్రామ పంచాయతీ సిబ్బంది చేపట్టిన సమ్మెకు మంగళవారం గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామెల్ మద్దతు తెలిపారు. అనంతరం రూ.5వేల వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూరు : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సూరారం నాగయ్య కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె మంగళవారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో పి.సైదులు, ఎస్.బుచ్చయ్య, ఎస్.లక్ష్మీ,వై.శైలజ, టి.మహేష్, ఎం. కృష్ణ కె.సోమయ్య, కె.అంజయ్య, వి.యాదయ్య, వి.ఎల్లయ్య,



సుదర్శన్, శివరాజ్, మోహినొద్దీన్, పరశురాములు, బుగ్గమ్మ, పరశురాములు, స్వామి, ధనంజీ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిపి మంగళవారం మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. సిబ్బందిని అందర్నీ పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మెరుగు యాదయ్య, పొలగోని జంగయ్య ,ముత్యాల చంద్రకాంత్ ,లోడ యాదయ్య ,భాస్కర ఈశ్వర్ ,రమేష్ ,నరసింహ చారి, మహేష్, రవి, లచ్చయ్య బద్దు , గలమ్మ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టి సమ్మె మద్దతుగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం పాల్గొని వారికి సంఘీంభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె వీరేమంచమన్నారు ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు వంట వార్పు చేసుకుని రోడ్డు మీదనే భోజనాలు వడ్డించుకుని తింటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు.కార్యక్రమంలో యాదగిరి లక్ష్మీకాంత్ తుడు మైసయ్య బాలమణి సాయిలు పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ- భువనగిరి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ పై మాట్లాడిన మాటలను వక్రీకరించిన అసత్య ప్రచారాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్,కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, పడిగెల రేణుక ప్రదీప్, షేక్ మజార్ పాష బబ్లు మచ్చ నరసింహ గౌడ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా గిరీష్ కుమార్ దర్గాయి దేవేందర్ సాల్వేరు ఉపేందర్ నాకోటి రాము జిట్టా మల్లారెడ్డి దాసరి మధు శేఖర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనమివ్వాలి

నవతెలంగాణ -బీబీనగర్

గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 21000 వేలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మంగళవారం నాడు మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని వారు సందర్శించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు, పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ పోరాటాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాశం బాలయ్య, మంద యాదగిరి, బండి మల్లేష్, పొట్ట రవి, సిల్వర్ రమేష్, యాదగిరి, స్వామి, భాగ్యమ్మ, అండాలు, సువర్ణ, మల్లేష్‌పాల్గొన్నారు .

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- ఆలేరు టౌన్

వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టనున్న విద్యాసంస్థల అందు విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సోమవారం విద్యార్థి సంఘాలు ప్రచారం నిర్వహించాయి. విఆర్, ఎస్ఆర్ కళాశాలల ప్రిన్సిపాల్ నలం అయ్యప్ప , కమటం రమేష్ లను ను కలిశారు. బందుకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు జిల్లా నాయకులు కాసుల నరేష్, జిల్లా నాయకులు మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నాయూనిఫార్మ్ టెస్ట్ బుక్స్ ఇవ్వలేదని, చదువులు చెప్పే టీచర్లు లేరని , పారిశుద్ధ్య కార్మికులు లేరని, అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వామ పక్షి విద్యార్థి నాయకులు కాముని ప్రణయ్, మహేష్,మధు నిశంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టార్చర్ భరించలేకే పార్టీని వీడినం

-పార్టీకి నష్టం చేసినట్టు నిరూపిస్తే ఆత్మహత్య చేసుకుంటాం
-సర్పంచ్ అభ్యర్థిగా ఎమ్మెల్యే ప్రకటించకున్నా ప్రజలే గెలిపించారు
-నాబిడ్డ పెళ్లికి ఎమ్మెల్యే కట్నంగా వేసిన రూ.70 వేలు తిరిగిచ్చేస్తా
-గుండాల సర్పంచ్ చిందం వరలక్ష్మీ ప్రకాష్

నవతెలంగాణ-గుండాల



ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి పెట్టిన టార్చర్ భరించలేకే బీఆర్ఎస్ పార్టీని వీడామనిగుండాల సర్పంచ్ చిందం వరలక్ష్మీ, ఆమె భర్త ఉద్యమ నాయకుడు చిందం ప్రకాష్ తెలిపారు.మంగళవారం గుండాలలో వారు విలేకరులతో మాట్లాడారు. 22 ఏళ్లుగా పార్టీ కోసమే పని చేశామని,ఉద్యమంలో ఎన్నో కేసులైనా భరించామని, పార్టీని అడ్డం పెట్టుకుని ఏనాడూ బతకలేదని, పూల పందిళ్లు,మగ్గం నేసుకుని బతికామని, పార్టీ కోసం ప్రతి పైసా నాజేబు నుంచే ఖర్చు పెట్టానని, ఉద్యమ సమయంలోఇదే ఎమ్మెల్యేనా రేకుల ఇంట్లో వచ్చి తినలేదా అని ప్రశ్నించారు. మాకు జరుగుతున్న అన్యాయానికి, అవమానాన్ని భరించలేక పార్టీకి దూరం జరిగామని, రెండేళ్లుగా ఎమ్మెల్యే కార్యక్రమాలకు వెళ్లకున్నాఎమ్మెల్యే ఎందుకు పిలిచి మాట్లాడలేదన్నారు. పార్టీలు మారి వచ్చిన వారితో మాపై లేనిపోని ఆరోపణలుచేయిస్తున్నారని, పార్టీకి నష్టం చేసినా, పంచాయతీ నిధుల్లో అవినీతికి పాల్పడినట్టు ఆధారాలతో రుజువుచేస్తే భార్యాభర్తలిద్దరం ఆత్మహత్య చేసుకుంటామని సవాల్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో ఎమ్మెల్యే 19గ్రామాలకు అభ్యర్థులను ప్రకటించి గుండాల అభ్యర్థిగా మాపేరు ప్రకటించలేదని, పార్టీ గాని, ఎమ్మెల్యే గానిమమ్ములను ఏనాడూ గుర్తించలేదని, అయినా ప్రజలు, కార్యకర్తలు పార్టీకి మేం చేసిన సేవను గుర్తించిఏకపక్షంగా సర్పంచ్ గా గెలిపించారని తెలిపారు. నిధుల కోసం ఎన్నిమార్లు ఎమ్మెల్యే వద్దకు పోయినాపట్టించుకోలేదని, నిఖార్సైన కార్యకర్తలు కొందరు మాబాధను ఎమ్మెల్యేకు చెప్పే ప్రయత్నం చేస్తే వారినిగెటౌట్ అంటూ బయటకు గెంటేశారని ఆరోపించారు. నా కొడుకు చనిపోతే ఎమ్మెల్యే కనీసం మానవతాదృక్పథంతో వచ్చి పరామర్శించలేదన్నారు. ఎమ్మెల్యే కట్నంగా వేసిన రూ.70 వేలు ఇప్పుడే విలేకరులు మధ్యవర్తులుగా ఎమ్మెల్యేకు తిరిగిఇచ్చేస్తానన్నారు. పార్టీ మండల అధ్యక్షునిగా నా పేరు చెప్పి సమావేశం పెట్టుకోమన్నారని, మీడియా కూడానా ఫొటోలు తీసుకుందని, కానీ సీల్డ్ కవర్లో వేరే పేరు ప్రకటించారన్నారు. ఐదు రూపాయల అవినీతికి పాల్పడినట్టు నిరూపించినా మోకాళ్లపై యాదాద్రి మెట్లు ఎక్కి ముక్కు నేలకు రాస్తామన్నారు. గ్రామపంచాయతీ నిధుల్లో అవినీతికి పాల్పడినట్టు గతంలోనే కలెక్టర్కుఫిర్యాదు చేస్తే విచారణ జరిపి ఏం లేదని తేల్చారని, అయినా మళ్లీ ఫిర్యాదు చేసుకోవచ్చని, ఏ విచారణకైనాసిద్ధమన్నారు. ఎమ్మెల్యే మమ్ములను ఎన్ని బాధలు పెట్టినా ఎక్కడా చెప్పుకోలేదని, వాళ్ల పెట్టిన బాధ,అవమానాలకు ఆత్మహత్య చేసుకుందామనుకున్నామని వాపోయారు. పార్టీని సత్యనాశనం పట్టించారని,ఇక పార్టీలో ఉండి ఎమ్మెల్యే టార్చర్ భరించలేకనే రాజీనామా చేశామని, ఇప్పుడు కార్యకర్తలతో లేనిపోనిఆరోపణలు చేయిస్తూ ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. పార్టీలను, జనాలను ముంచినోళ్లకు మమ్ములనువిమర్శించే అర్హత లేదని, మున్ముందు ఎలాంటి పరిణామాలను ఎదుర్కోవడానికైనా సిద్ధమని, ఆధారాలులేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించాలని వినతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బీసీ హాస్టల్ విద్యార్థులకు తక్షణమే నోట్ బుక్స్ అందించాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అప్సర్ ఖాన్ వినతి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న వెనకబడిన తరగతుల హాస్టల్ విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమైన నెల రోజులుగా వస్తున్న ఇప్పటివరకు నోటు పుస్తకాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. పాఠశాలలో సిలబస్ పూర్తవుతున్న నేపథ్యంలో క్లాస్ లో టీచర్లు చెప్పే పాఠాలను విద్యార్థులు తాటికమ్మలపై రాయాలనా అని ప్రశ్నించారు. నోట్ బుక్స్ తీసుకెళ్లడానికి ఇతర మెటీరియల్స్ కోసం ట్రాన్స్ పోర్ట్ చార్జిలు అవుతాయనే సాకు తో పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులపై నీళ్లు చల్లుతున్నారని, తక్షణమే నోటు పుస్తకాలను వార్డెన్లు తీసుకెళ్లి విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

మధ్యాహ్న భోజన మెనూ చార్జి పెంచి, పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ ఎంఈఓ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి రెండవ రోజు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు చెల్లించే గౌరవ వేతనం 10 నెలలు కాకుండా 12 నెలలకు పొడిగించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు కలెక్టరేట్ ఎదుట మహాధర్నానిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, జిల్లా నాయకులు దొడ్డి ఉండాలు, ఈసం నాగలక్ష్మి, కోయగుర పద్మ, మనిమద్దే బిచ్చెప్పమ్మ, కుకుడాల విజయలక్ష్మి, కందుకూరి సైదమ్మ, సుక్క సైదమ్మ, దాసరి ఎల్లమ్మ, పోతేపాక లింగమ్మ, సిలువుల వెంకటమ్మ, అయితే గోని లింగమ్మ, కాసర్ల అలివేలు, ముసుకు కళావతి, బరిగల అలివేలు, గొర్రె సత్తెమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా హాస్టళ్లు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో ఉన్న హాస్టళ్లు, గురుకులాలు అధ్వానంగా జైలు కంటే హీనంగా ఉన్నాయని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన బీసీ హాస్టల్ ను సందర్శించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు హాస్టల్లో విద్యార్థులకు సరైన మెనూ అందించడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నల్గొండ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ కుమార్, నగర కార్యదర్శి హేమంత్, సాయికిరణ్, ఎన్జి కళాశాల అధ్యక్షులు ప్రశాంత్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ నాంపల్లి మధు, రవిశంకర్, గౌతం, అశోక్ పాల్గొన్నారు.

కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని ఏఐటీయూసీ జాతీయ నాయకులు ఉజ్జీనీ రత్నాకర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లక్షలాదిమంది కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించడంలో పాలకులు విఫలం చెందారని ఆరోపించారు. . కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధాన నిరసిస్తూ ఆగస్టు 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే ఆందోళనలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం నిరంతరం ఏఐటీయూసీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోనకొండ వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు ఎశబోయిన యాదయ్య, ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి విశ్వనాధుల లేనిన్, మహేశ్, లింగం,వి అశోక్, బాణాల అంజల్ రావు, పి శ్రీను,లింగస్వామి,శివ కృష్ణ గురవయ్య,రవి సత్యం,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే విద్యాసంస్థల బంద్

నవతెలంగాణ-నకిరేకల్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో ఆ సంఘం జిల్లా ముఖ్యుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే కుట్రలు కొనసాగిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని పాతరేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘంజిల్లా కన్వీనర్ మహేష్, జిల్లా నాయకులు అనిల్, బాలు, జశ్వంత్, మహేష్, వెంకటేష్, రామ కృష్ణ, రాకేష్ పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సేవలు అభినందనీయం

నవతెలంగాణ-పెద్దవూర

గ్రామాల్లోకి ప్రజలకు పలురకాల సేవలు అందిస్తున్నారని, వారిసేవలు అభినందనీయమని పెద్దవూర ఆరోగ్య కేంద్రం చైర్మెన్ ఎంపీపి చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం పెద్దవూర ప్రభుత్వ ఆస్పత్రి పరిధిలోని పలు గ్రామాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎం, ఆశావర్కర్లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం ఉచితంగా అదజేసిన చీరెలను పంపిణి చేసి మాట్లాడారు.త్వరలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన డిజిటల్ బీపీ పరికరాలను ఏఎన్ఎంలకు అందించేందుకు ప్రభుత్వం ప్లాన్‌చేసిందని తెలిపారు.మండలంలో 68 మంది ఆశావర్కర్లు13 మంది ఏఎన్ఎంలకు ఒక్కొక్కరికి ఒక్కొక్క చీరే పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ కొండమల్లేపల్లి

నేడు ఎస్ఎఫ్ఐ ,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టబోయేటటువంటి విద్యాసంస్థల బంద్ కార్యక్ర,మాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్ కోరారు.మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల నందు విద్యార్థులతో కలిసి విద్యాసంస్థల బంద్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎన్ బాబులాల్, వడ్డేపు శివకుమార్ ,సతీష్, శివ కుమార్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షునిగా లింగయ్య

నవతెలంగాణ-చండూర్

టీడీపీ మండల అధ్యక్షునిగా పట్టణకేంద్రానికి చెందిన ఎర్రజెళ్ళ లింగయ్యను నియమించినట్టు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా అబ్బనగోని అంజయ్య, మారగొని బిక్షం , ప్రధాన కార్యదర్శిగా మారగొని పాపయ్య, అధికార ప్రతినిధిగా గంట సాయికుమార్, కోశాధికారిగా కొంపల్లి జంగయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిలుగా కావలి బిక్షం ,కలకొండ యాలాద్రి, కార్యదర్శి లు గా జాల సత్తయ్య ,సాపిడి నరసింహలను, కార్యవర్గ సభ్యులుగా కొలుకులపల్లి యాదయ్య ,బొడ్డు బిక్షమయ్య, కావలి వెంకన్న, సుంకరి రాములు, ఇరిగి నరేష్, గిరి బిక్షం, చెనగాని లింగయ్య, చిలుమూల రాములమ్మ లను ఎన్నుకున్నట్టు తెలిపారు.

బీసీల రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

బీసి ముఖ్యమంత్రి, మిషన్ 60 (బీసీలకు 60 ఎమ్మెల్యే టికెట్లు) డిమాండ్స్‌తో ఈ నెల 15న ఎల్ బీ నగర్‌లోని కేబీఆర్ కన్వెన్షన్లో నిర్వహిస్తున్న బీసీల రాజకీయ ప్లీనరిని విజయవంతం చేయాలనీ బీసి యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 10 వేల మంది ప్రతినిధులతో నిర్వహించే బీసిల రాజకీయ ప్లీనరి తెలంగాణలో రాజకీయాలను శాసించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, గౌరవ సలహాదారు నెలపట్ల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, యలిజాల రమేష్, మారోజు రాజ్ కుమార్, రాములు, రవీందర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు నిరసన కార్యక్రమాలు

నవతెలంగాణ-దేవరకొండ

రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనకు వ్యతిరేకంగా, కాంగ్రెస్ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా నేడు మండల కేంద్రాలలో, రేపు నియోజకవర్గ కేంద్రలలో,జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతన్నకు 24 గంటలు ఉచిత విద్యుత్ వద్దు అంటూ కాంగ్రెస్ ప్రకటించిన నేపథ్యంలో మండల, నియోజకవర్గ,జిల్లా కేంద్రాలలో కాంగ్రెస్ దిష్టిబొమ్మలను దహనం చేయాలన్నారు.రైతులు,బీఆర్ఎస్ నాయకులు, రైతు బంధు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మున్సిపాలిటీకి అంతర్గత సీసీరోడ్లకు నిధులు మంజూరు చేయాలని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు దేవరకొండ శాసన సభ్యులు,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ కోరారు.మంగళవారం మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూదేవరకొండ మున్సిపాలిటీలో అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ,మిషన్ భగీరథ పైపులైన్ల వల్ల రోడ్లు పాడైపోయాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.పట్టణంలో అంతర్గత సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

మట్టిఅక్రమర్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -చండూర్

చండూరు పులాయికుంట చెరువులో మట్టితవ్వకాలు చేపట్టిన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ ,చండూరు ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ రాపోలు ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ చెరువులకు జలకళ తెచ్చేందుకు మిషన్ కాకతీయ చేపట్టి కృషి చేశారన్నారు. కానీ కొంతమంది సర్పంచులు అక్రమ తవ్వకాలకు పాల్పడుతూ అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అక్రమార్కుల పైన క్రిమినల్ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపైన ఇప్పటికే సంబంధిత ఐబి శాఖ అధికారులకు, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పట్టణంలోని శ్రీ కనుక దుర్గమ్మ గుడి సెంటర్‌లో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ముడు గంటల ఉచిత కరెంటు చాలు అన్న రేవంత్ రెడ్డి తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మెన్ మేండే సైదులు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య,కోనేటి కృష్ణ,నాయకులు గుండేబోయిన సైదులు, పొన్నం లక్ష్మయ్య,జిట్ట చంద్రకాంత్,జగిని బిక్షం రెడ్డి,జిట్ట బొందయ్య,దాసరి నరసింహ, చింతగంటి ప్రవీణ్,వరకాంతం నరేందర్ రెడ్డి,బొబ్బలి బిక్షం రెడ్డి, మర్ల రాంరెడ్డి,బోయినపల్లి శీను , కాకులారపు బోర్ర రెడ్డి,జయరపు శివ,కన్నెబోయిన శ్రీశైలం, పోలేపల్లి సత్యనారాయణ, సాగర్ల గోవర్ధన్,పబ్బతి సత్యనారాయణ, చేపూరి మారయ్య జిట్ట రమేష్ ఆవుల ఆనంద్, చిత్రగంటి నాగరాజు,యాసిన్ ,సంత్ సింగ్. తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -కట్టంగూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ లోఉన్న బిల్లులను విడుదల చేయాలని సీఐటీయూజిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కమిటీ సభ్యులు గుడుగుంట్ల రామక్రిష్ణ,మధ్యాహ్నం భోజనం కార్మికుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మాచర్ల యాదమ్మ కంకణాల శోభారాణి,కార్మికులు విజయ,నాగమ్మ చంద్రకళ, పార్వతమ్మ రాజు అనసూర్య చంద్రకళ,లలిత,ఈరమ్మ మంగమ్మ పాల్గొన్నారు.

నేడు, రేపు జిల్లా వ్యాప్తంగా నిరసనలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రేవంత్‌రెడ్డి రైతువ్యతిరేక వ్యాఖ్యలకు,విధానాలకు నిరసనగా ఈనెల 12, 13న నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతు వేదికల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం అద్భుతంగా అభివృద్ధి చెంది భారతదేశంలోనే నెం1 ,నెం 2 స్థాయికి వ్యవసాయ రంగం చేరుకొని రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని తెలిపారు.

పేదలకు వరం బుసిరెడ్డి ఫౌండేషన్‌సేవలు

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బుసిరెడ్డి పౌండేషన్ పేదలకు, అబాగ్యులకు వరంగా మారింది.ఆపదలో ఉన్న వారికి నేనున్నాను అంటూ ముందుకు వచ్చి ఆర్థికసహాయం అందిస్తున్నారు.బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్, వైష్ణవి కన్స్ట్రక్షన్ పాండురంగారెడ్డి. అందులో భాగంగా మంగళవారం మండలంలోని మర్రిపు తండాలో03కి, తంగ్గిళ్లతండాలో 05 పాల్తితండా08 మంది,ఎనేమీది తండాలో03 రామన్నగూడెంతండాలో 04,రామన్నగూడెంలో04, మరో ముగ్గురికి మొత్తం 30 మందికి 1,50,000 రూపాయలు పేదలకు, వికలాంగులకు,వృద్దులకు, ఆర్థిక సహాయం చేశారు.అనంతరం రామన్నగూడెం తండాలో కంకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈయన వెంట తిరుమల గిరి సాగర్ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్ రెడ్డి, సర్పంచులు సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి,నడ్డి లింగయ్య,బాణావత్ శంకర్‌నాయక్, పాల్తీ చంద్యానాయక్, ఉపసర్పంచ్ ప్రదీప్‌రెడ్డి,బీఆర్ఎస్ జిల్లా నాయకులు రమావత్ రవి నాయక్,నరేష్‌నాయక్, బుర్రి రాంరెడ్డి,కొంపల్లి ముస్తఫావున్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ

పెద్దవూర:మండలంలోని పోతునూరు ప్రాదమీకోన్నత పాఠశాలలో పోతునూరు గ్రామానికి చెందిన ఆవనూరి హరీష్ హైదరాబాదులో బుక్ స్టాల్ పెట్టుకొని వ్యాపారం జీవనం సాగిస్తున్నారు.అయన కుమార్తె,సమన్వి,పుట్టినరోజు సందర్భంగా 35వేల రూపాయల నోట్‌బుక్స్,పెన్సిళ్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తుమ్మదుర్గమ్మ, వైస్‌సర్పంచ్ పెండ్యాల లక్ష్మమ్మ,ఎస్ఎంసీ చైర్మెన్ రెడ్డి సుమలత, గ్రామపెద్దలు పెండ్యాల కొండల్‌రావు, వెంకటేశ్వరరావు,జనార్దన్‌రావు, గునబోయిన శ్రీనివాస్,నర్సింహ, ప్రధానోపా ధ్యాయులు బానోతు సక్రునాయక్,ఉపాధ్యాయులు గోవర్ధన్,అనూష,లావణ్య,ధర్మారెడ్డి పాల్గొన్నారు.

విద్యాసంస్థలబంద్‌కు సంపూర్ణబంద్

మిర్యాలగూడ :విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ కోరారు మంగళవారం స్థానికంగా ఆ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్, ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని, ప్రయివేట్ సెమీ కార్పొరేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పతాని శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి బాబునాయక్, జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రప్రసాద్, శ్రీనునాయక్, వినోద్, పల్లా భిక్షం, ఫారుక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.